# వారంలోగా ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి



16లో.. కలెక్టర్ పమేలా సత్పతి


కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 29, జనవరి 2025 16 పేజీలు




2 లో..

## భూమి కబ్జాపై
# అధికారులు సీరియస్

కదిలిన రెవెన్యూ యంత్రాంగం

మొదలైన ఎంజాయ్ మెంట్ సర్వే


సర్వే నెంబర్ 437 ,251 నెంబర్లపై మొదలైన సర్వే

రెండు టీముల తో సర్వే చేయనున్న వైనం

వారం రోజుల్లో భూమిపై అర్హులవరు అనర్హులవరో తేలనున్న వైనం

అనర్హులపై చట్టపకారం చర్యలు చర్యలు తీసుకుంటామంటున్న అధికారులు

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** ప్రభుత్వ భూమిని కొందరు భూ బకాసురులు ప్రజాప్రతినిధులు అధికారులతో ముక్కై కబ్జా చేసుకుని పట్టాలు పొంది ధరణిలో నమోదు చేయడంతో పాటు రైతుబంధు పొందిన విషయం అందరికీ తెలిసిందే. ఇట్టి భూ కబ్జా విషయం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల కు వచ్చిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో పాటు వార్త దినపత్రికలో ఈ భూకబ్జా లో ముసుకు దొంగలు ఎవరు అనే కథనం రావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం అయింది. దీంతో ఇట్టి భూ కబ్జా విషయాన్ని రెవెన్యూ అధికారులు సీరియస్గా తీసుకొని ఎంజాయ్ మెంట్ సర్వే కోసం రెండు టీంలు ఏర్పాటు చేశారు. మొదటి టీం మంగళవారం రోజు జగిత్యాల జిల్లాలోని రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 437 ,251 నెంబర్లు సర్వే ప్రారంభించారు. కాగా సర్వేనెంబర్ 437 లో 3 87 ఎకరాల 21 గుంటల భూమి ఉండగా 90 ఎకరాల 24 గుంటల భూమి 83 మంది వ్యక్తులు కారికంగా పట్టా చేసుకొని ధరణిలో ఎక్కించుకొని రైతు బంధు పొందుతుండగా రెవెన్యూ రికార్డులలో 142 మంది వ్యక్తులు చేసుకొని పాస్ బుక్కులు పొందినట్లు రెవెన్యూ రికార్డులలో..







2 లో..

## ఎట్టకేలకు ఒడ్డెక్కిన
# ప్రజాభిప్రాయ సేకరణ

నిర్వాసితులు తక్కువ....
పోలీసులు ఎక్కువ...

ఎమ్మెల్యేను అడ్డుకున్న పోలీసులు

మాజీ ఎమ్మెల్యేను నిర్బంధించిన ఖాకీలు

మోహరించిన పోలీసు బలగాలు

నిరసన తెలిపిన జర్నలిస్టులు

గోదావరిఖని, ప్రభాతవార్త : పోలీసుల మోహరింపు... ముందస్తు అరెస్టులు... ఆందోళనలు... నిరసనల మధ్య ఎట్టకేళకు ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్ రెండవ దశ పనులకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ఒడ్డెక్కింది. మంగళవారం ఎన్టీపీసీ జ్యోతినగర్‌లోని జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆధ్వర్యంలో ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్ రెండవ దశ పనులకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. ఆధ్యాంతం భారీగా సంఖ్యలో పోలీసుల మోహరింపు మధ్య ఈ ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగింది.





2 లో..

## స్థానిక సంస్థల ఎన్నికలకు
# రంగం సిద్ధం

మూడు రోజుల్లో మోగనున్న ఎన్నికల నగారా..?

మూడు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్..?

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మూడు రోజుల్లో ఎన్నికల నగారా మోగనున్నట్లు సమాచారం. ఈ మేరకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఓ మంత్రి తమ కార్యకర్తలకు సూచించినట్లు తెలిసింది. సంవత్సర కాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. రానున్న మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పరిశ్రమలకు
## భూకేటాయింపులపై
# ప్రత్యేక పాలసీ

100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన

డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీ

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



2 లో..

# భూమి కబ్జాపై అధికారులు సీరియస్



మొదటి పేజి తరువాయి..

నవోదయ ఉన్నది. కాగా 251 యొక్క సర్వే నెంబర్ లో కూడా కొందరు వ్యక్తులు అనధికారికంగా పట్టాలు చేసుకుని ధరణిలో ఎక్కించుకొని రైతుబంధు పొందుతున్నట్లు. కాగా ఈ రెండు నెంబర్లపై రెవెన్యూ అధికారులు మంగళవారం రోజు నుండి ఎంజాయ్ మెంట్ సర్వే ప్రారంభించారు ఎంజాయ్మెంట్ సర్వేలో పట్టా భూమి ఎంత మందికి పొట్ట భూమి ఉన్నది ఎంత భూమిని ఆక్రమించుకున్నారు మోకపై ఉన్నారా లేదా ఏ పంటలు సాగు చేస్తున్నారు వీరికి ఎంతవరకు పట్టా ఉన్నది ఎంత ఆక్రమించుకున్నారు తదితర విషయాలు ఈ ఎంజాయ్ మెట్ సర్వేలో తెలియనున్నది. బుధవారం నుండి మరో రెవెన్యూ టీం సర్వే చేయనుండగా 437, 251 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని వారం రోజులలో సర్వే పూర్తి చేయనున్నారు. ఈ సర్వేలో భూమి పట్టా చేసుకున్నది ఎంత ఆక్రమించుకున్నది ఎంత తదితర మొత్తం విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నది ఈ సర్వేలో అర్హులు ఎవరు అనర్హులు ఎవరు తెలిసే అవకాశం ఎంతగానో ఉన్నది.

**ఎంజాయ్ మెంట్ సర్వేలో అర్హులు ఎవరు అనార్హులెవరు తెలుస్తుంది. అనర్హులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం**

**ఏరుకొండ శ్రీనివాస్, జగిత్యాల రూరల్ తాసిల్దార్**

జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామంలోని శివారు ప్రాంతంలో సర్వేనెంబర్ 437 ,251 నెంబర్లలో ప్రభుత్వ భూమి అనధికారికంగా పట్టాలు చేసుకోవడంతోపాటు, చాలా భూమి కబ్జా గురైనట్లు తెలియడంతో ఈ రెండు సర్వే నెంబర్లను, రెండు రెవెన్యూ టీంలు ఏర్పాటు చేసి ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభించామని అన్నారు. ఈ సర్వేలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ఎంత భూమి అనధికారికంగా పట్టా చేసుకున్నారు ఎంత భూమి ఆక్రమించుకున్నారు ఫీల్డ్ లెవల్లో ఎవరు ఉన్నారు ఏ పంట సాగు చేస్తున్నారు వ్యవసాయానికి వాడుతున్నారా కమర్షియల్ వాడుతున్నారా తదితర విషయాలు మొత్తం ఎంజాయ్మెంట్ సర్వే ద్వారా తెలుస్తుందన్నారు ఈ సర్వే వారంలో పూర్తవుతుందని ఈ సర్వే ప్రకారం అనర్హులు ఎవరు అర్హులు ఎవరు అనే విషయం తెలిసిపోతుందని అనర్హులపై నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనర్హులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.



# పరిశ్రమలకు భూకేటాయింపులపై ప్రత్యేక పాలసీ

మంథని ప్రభాతవార్త

హైదరాబాద్ శివారుల్లో కొత్తగా రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ లో రూ.100 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన "డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధులతో మంగళవారం సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. "ఐటీ రంగంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతుంది. ప్రముఖ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి. అందుకే హైటెక్ సిటీ తరహాలోనే కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

వీటిని ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలి నగర శివారుల్లో ఏయే ప్రాంతాల్లో ఇందుకు అనుకూలంగా ఉన్నాయో సంబంధిత యంత్రాంగం అధ్యయనం చేస్తుంద్ధి అని వివరించారు. "ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తాం. రవాణా సౌకర్యాలు కల్పిస్తాం. ఎక్కడి నుంచైనా ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తాం. ఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తాం్థ అని చెప్పారు. "పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటీ వరకు ప్రత్యేక పాలసీ అంటూ ఏదీ లేదు. దీని వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారు. అందుకే ప్రత్యేక పాలసీని రూపొందించాలని నిర్ణయించాం.

పెట్టుబడి, కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తాం్థ అని అన్నారు. "హైదరాబాద్ లో రూ.100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీని సంతోషంగా ఆహ్వానిస్తున్నాం. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సహకరిస్తాం. రాబోయే అయిదేళ్లలో ఈ సంస్థ 900 మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తుంద్ధి అని వివరించారు. కార్యక్రమంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ డా.విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈవో మధుసూదన్, "డ్యూ" వెంచర్స్ ప్రెసిడెంట్ సురేష్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ఒడ్డెక్కిన ప్రజాభిప్రాయ సేకరణ

మొదటి పేజి తరువాయి..

ఈ ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితులు సంఖ్య కంటే పోలీసుల సంఖ్యే ఎక్కువగా కనిపించింది. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ నేతృత్వంలో సుమారు 700 మందికి పైగా పోలీసులతో ఈ ప్రజాభిప్రాయ సేకరణలో మోహరించారు. తనిఖీల పేర పోలీసులు వ్యవహరించిన తీరును ప్రజలు తీవ్రంగా ఆగ్రహించారు. ప్రజాభిప్రాయ సేకరణకు సమస్యలను, అభిప్రాయాలను విన్నవించుకునేందుకు వచ్చిన తమను తనిఖీ పేరుతో అవంతరాలు సృష్టించారని మండిపడ్డారు. సమస్యలను విన్నవించుకునేందుకు వినతులను తీసుకువెళ్తే పోలీసులు అడ్డుకున్నారని, ఇదేంటని ప్రశ్నించారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనేందుకు వచ్చిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను సైతం ఒక దశలో పోలీసులు అడ్డుకున్నారు. అంతేగాకుండా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ని సైతం పోలీసులు అడ్డుకొని గేట్ వద్దనే అదుపులోకి తీసుకొని గ్జెపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**నాయకుల అరెస్ట్...**

ఎన్టీపీసీ తెలంగాణ విద్యుత్ ప్లాంట్ విస్తరణలో భాగంగా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన నాయకులను గ్జెపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంసాని శంకర్, రెండో డివిజన్ కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, ఐఎఫ్‌టియు నాయకులు చిలుక శంకర్‌తోపాటు వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులున్నారు. అక్రమంగా అరెస్టు చేసి, నిర్మధించడం దుర్మార్గమైన చర్యని వారు తీవ్రంగా ఖండిరచారు.

**జర్నలిస్టుల నిరసన...**

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో వార్త సేకరణకు వచ్చిన జర్నలిస్టులను, ఫోటోగ్రాఫర్లను, వీడియో గ్రాఫర్లను పోలీసులు అడుగడుగునా అడ్డుకుంటుండటంతో జర్నలిస్టులు సైతం నిరసనకు దిగారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం వద్ద గ్బెఠాయించి నిరసన చేపట్టారు. వార్త సేకరణ ఆటంకాలు కలిగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో డిసిపి చేతన వారిని శాంతింపజేయడంతో జర్నలిస్టులు నిరసన విరమించారు.

**మోహరించిన పోలీసు బలగాలు...**

ఎన్టీపీసీ జ్యోతినగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జరిగిన ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్ విస్తరణకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణకు గట్టి బందోబస్తు కల్పించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ నేతృత్వంలో పెద్దపల్లి డిసిపి చేతన ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. మొత్తం 785 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. 5గురు ఏసిపిలు, 25 మంది సిఐలు, 48 మంది ఎస్ఐలు, 13 మంది మహిళా ఎస్ఐలు, 58మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 393 మంది కానిస్టేబుళ్లు, 145 మంది మహిళా కానిస్టేబుళ్లు, 62 మంది హోంగార్డులు, 35 మంది మహిళా హోంగార్డులతో మోహరించారు. సమావేశం ప్రాంతం, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డిఎస్‌పి/ఏసిపిలు ఇన్‌ఛార్జిలుగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. పికప్ పార్టీలు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ గ్డెవర్షన్, పికెటింగ్, బిడి టీమ్స్‌తో బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ప్రతి ఒక్కరి అభిప్రాయాలను నమోదు చేసుకున్నాం**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్షఎన్టిపిసి విద్యుత్ ప్లాంట్ నిర్మాణంపై ప్రజలు అందించిన అభిప్రాయాలను స్వీకరించామని, ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని నమోదు చేసి సంబంధిత శాఖకు పంపుతామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఎన్టీపీసీ తెలంగాణ రెండవ ఫేస్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణంపై నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలతో కలిసి పాల్గన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, అన్ని సంఘాల ప్రతినిధులకు, వివిధ వర్గాల ప్రజలకు ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణంపై అభిప్రాయాలు సేకరించినట్లు కలెక్టర్ తెలిపారు. సుమారు 49 మందికి పైగా తెలిపిన అభిప్రాయాలను నమోదు చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో భాగంగా ఎన్టీపీసీ ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ తెలంగాణ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా 1600 మెగా వాట్ల సంబంధించి విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేసుకొని సరఫరా చేయడం జరుగుతుందని, ప్రస్తుతం రెండవ దశలో మిగిలిన 2400 మెగావాట్ల (800 మెగావాట్ల 3 యూనిట్ల) ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ తీసుకున్నామని అన్నారు. ఎన్టిపిసి రెండవ ఫేస్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసుకున్న తర్వాత దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ప్లాంట్‌గా మన రామగుండం ఆవిర్భవిస్తుందని అన్నారు. ఎన్టిపిసి రెండవ ఫేస్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం వల్ల జరిగే పర్యావరణ మార్పుల పై స్టడీ చేసి నివేదిక తయారు చేసారని అన్నారు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల నుంచి వచ్చిన సందేహాలు, సూచనలు అన్ని పరిగణలోకి తీసుకొవడం జరుగుతుందని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ వీడియో రికార్డింగ్ జరుగుతుందని అన్నారు. ప్రజల అందించిన అభిప్రాయాల ఆధారంగా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఉంటుందని అన్నారు. విద్యుత్ ప్లాంట్ నిర్మాణం వల్ల వచ్చే సామాజిక ఆర్థిక పర్యావరణ మార్పులు, ఎన్టిపిసి చేపట్టే చర్యలు , ప్రాజెక్టు వివరాలను అధికారులు ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించారు. విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు వల్ల సమీప గ్రామాలలో ఎన్టిపిసి సంస్థ సిఎస్ఆర్ నిధులతో చేపట్టాల్సిన అభివఅద్ధి పనులపై సైతం వచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రీజనల్ అధికారి బిక్షపతి, రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, సెంట్రల్ ఎన్‌బిసి సభ్యులు బాబర్ సలీం పాషా, తెలంగాణ ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యా సంస్థల ప్రతినిధులు పర్యావరణవేత్తలు సామాజిక వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సమీప గ్రామాలలోని ప్రజలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

సంవత్సర కాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో అవస్థలు ఎదుర్కొన్న ప్రజలకు త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇబ్బందులు తొలగనున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1121 పంచాయతీలున్నాయి. 2024 జనవరి 31న గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 2 నుండి ప్రత్యేక అధికారుల పాలనలోకి గ్రామపంచాయతీలు వచ్చాయి. సంవత్సర కాలంగా ప్రత్యేక అధికారులు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. నిధులు రాక నానా అవస్థలు పడ్డారు. తాజా మాజీ సర్పంచులు కూడా నేటికీ బిల్లులు రాక ఎదురుచూస్తూనే ఉన్నారు. అప్పులు తెచ్చి పనులు చేయగా బిల్లులు రాకపోవడంతో వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు చెల్లించాలని ఆందోళనలు కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. నేటికీ ఇంకా బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరుగుతుండడంతో ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు మూడు రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో, రాష్ట్ర మంత్రుల్లో చర్చ జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వము కుల గణన కార్యక్రమం కూడా పూర్తి చేసిన సంగతి తెలిసిందే. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావలసి ఉంది. ఓటర్ల జాబితాలను విడుదల చేశారు. పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచారు. పత్రాలను కూడా ముద్రించారు. ఏ క్షణాన నోటిఫికేషన్ వచ్చిన వెంటనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉంది. ఏర్పాట్లు సైతం పూర్తి చేసుకుంది.

ఇది ఇలా ఉండగా 6 గ్యారంటీలను కూడా అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం ఇక స్థానిక సమరానికి సిద్ధమయ్యేందుకు నోటిఫికేషన్ జారీకి సిద్ధమైంది. ఈనెల 26న ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అంతకుముందు మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి పథకాన్ని అమలు చేసింది. ప్రస్తుతం రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించింది. మొదట విడతగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను అమలు చేస్తున్నారు. మిగిలిన గ్రామాలను కూడా ఎంపిక చేసి పథకాలను అర్హులకు అందించనున్నారు. పథకాల అమలు ప్రారంభించాకే ఎన్నికలకు వెళ్లాలనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు సాగుతుంది. అందులో భాగంగానే నోటిఫికేషన్ కూడా మూడు రోజుల్లో రానుంది. ఇప్పటికే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు అధికార పార్టీ శ్రీకారం చుట్టింది. ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు జరుగుతూనే ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ నోటిఫికేషన్ రాగానే ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతాయి.

# కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలి

**అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

సంఘాలలో లేని పేద మహిళలను గుర్తించి కొత్త సంఘాలను ఏర్పాటు చేయించాలని మెప్మా సిబ్బందిని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం ధన శ్రీ పట్టణ సమాఖ్య ప్రతినిధులు , ఆర్ పి లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త స్వశక్తి సంఘాల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు . అలాగే అర్హత లేని సభ్యులను , పని చేయని సంఘాలను గుర్తించి తొలగించాలని అన్నారు. స్వశక్తి సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ఇప్పించాలని అన్నారు. స్త్రీ నిధి ద్వారా భీమా సౌకర్యంతో పాటు విస్తృత ప్రయోజనాలు ఉన్నందున అమలు చేయడానికి ధన శ్రీ పట్టణ సమాఖ్య సహకారం అందించాలని అన్నారు. పి ఎం స్వనిధి లో బాగంగా మరికొంత మంది వీధి వ్యాపారులకు ప్రయోజనం కలగడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వశక్తి సంఘాల , వీధి వ్యాపారుల ఎన్ పి ఎ జాబితా పై దృష్టి సారించి ఋణ బకాయిలు వసూళ్లయ్యేందుకు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా డిస్ట్రిక్ట్ మిషన్



కో ఆర్డినేటర్ సతీష్ బాబు , స్త్రీ నిధి సంస్థ రీజనల్ మేనేజర్ దుర్గా ప్రసాద్, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మోనిక , సి ఒ లు ఊర్మిళ ,శ్వేత , శమంత , ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

2017 సంవత్సరంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ష కొండ గ్రామంలో జరిగిన భూతగాదా కేసులో నిందితుడు రేగుంట చిన్న లక్ష్మయ్య అలియాస్ లస్మయ్య కు మెట్ పల్లి అసిస్టెంట్ స్టేషన్స్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి డి. నాగేశ్వరరావు న్నిదితుడికి 5 సంవత్సరాల జైలు శిక్ష 2000/ రూపాయల జరిమానా విధించారు.వివరాల్లోకి వెళితే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ష కొండ గ్రామానికి చెందిన సల్వాల రాజేందర్ వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన చిన్న లక్ష్మయ్య కు సల్వాల రాజేందర్ కు భూహద్దుల విషయంలో గొడవలు జరుగుతూ ఉండవి. ఈ యొక్క గొడవలను మనసులో పెట్టుకొని తేదీ 0209 2017 రోజున పొలం పనులు చేసుకుంటున్న సల్వాల రాజేందర్ ను రేగుంట చిన్న లక్ష్మయ్య అలియాస్ లస్మయ్య గొడ్డలితో దాడి చేసి హత్యా ప్రయత్నం చేశాడు. బాధితుడి భార్య సల్వాల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఇబ్రహీంపట్నం ఎస్.ఐ. బి. రాము నాయక్ నిందితుడి పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.కేసు విచారణలో భాగంగా మంగళవారం జడ్జి సాక్షులను విచారించిన అనంతరం నిందితుడు రేగుంట చిన్న లక్ష్మయ్య కు 5సంవత్సరాలు జైలు శిక్ష 2000/ రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ యొక్క కేస్ లో ఏపీపీ గా మల్లేశం ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఎస్సై రాము నాయక్, లైజనింగ్ కానిస్టేబులు కవిత, శ్రీధర్, కోర్టు కానిస్టేబుల్ రాజేంధర్ నిందితుని కి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితుడు కి జైలు శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అభినందించారు.

## మిస్సింగ్ కేసు నమోదు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని), ప్రభాతవార్త.**



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది. స్థానిక శ్రీనగర్ కాలనీకి చెందిన తోట వరలక్ష్మి తనతోపాటు తన కొడుకు తోట అద్విక్ ఇంట్లో గొడవల కారణంగా ఆత్మహత్య చేసుకుంటానని తెలిపి ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎవరైనా ఆచూకీ తెలిస్తే వెంటనే గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు 8712656516, 8712656517 నెంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు.

## బిజెవైఎం అధ్యక్షునిగా చల్లా జితేందర్ రెడ్డి

**కొనరావుపేట, ప్రభాతవార్త.**

బిజెవైఎం కొనరావుపేట మండల అధ్యక్షునిగా చల్లా జితేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాలకర బాలాజీ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ సూచనలతో, పార్టీ అభివృద్ధికై మండల ప్రజల సమస్యలపై, విద్యా రంగ సమస్యలపై, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపునకు కీలక పాత్ర పోషించాలని సూచించారు.



## డా. చిందం సునీతకు జీవిత సాఫల్య పురస్కారం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధినేత జి. కృపాదానం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కరీంనగర్ కళాభారతిలో జరిగిన సంగీత విభావరి కార్యక్రమంన సాహిత్య, కళారంగంలో విశిష్ట సేవలకు గాను జగిత్యాల కు చెందిన కళాశ్రీ సాహితీ వేదిక ప్రధాన సభ్యురాలు డాక్టర్ చిందం సునీతకు జీవిత సాఫల్య పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఈ పురస్కారం నాకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రవీణ్ సెల్వజి, వెంకటస్వామి గాయకులు ముఫిథిన్, గాయకురాలు సంధ్య, వంగల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.**

ప్రజా గాయకుడు గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కేంద్రంలోని తాహసిల్ చౌరస్తా వద్ద యువజన కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ చేసిన ప్రజా పోరాటాలు తెలియక బండి సంజయ్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన ఉద్యమకారుడని తెలిపారు.గద్దర్ పై చేసిన వ్యాఖ్యలని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలి

**- జమాత్ ఇ ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షుడు**

**ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని జమాత్ ఇ ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షుడు ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ విజ్ఞప్తి చేశారు. మంగళవారం యైటింక్లయిన్‌కాలనీ షిర్కే ఆటో డ్రైవర్, యాజమానుల యూనియన్ సంఘం సభ్యులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమం, సంఘ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ రవీందర్, ఆరెల్లి విజయ్ కుమార్, అంకుశావలి తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## రౌడి షీటర్‌పై ఆరు నెలల జిల్లా బహిష్కరణ

**- సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసుల్లో నిందుతుడిగా ఉంటూ చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతు ప్రజా శాంతికి ఇబ్బందులు కలిగిస్తున్న రౌడి షీటర్ మహమ్మద్ మోయిస్ పాషా అలియాస్ మోయిజ్ అనే వ్యక్తిని జిల్లా నుండి ఆరు నెలలు బహిష్కరించడం జరిగిందని టౌన్ కృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్ కి చెందిన మహమ్మద్ మోయిస్ పాషా అలియాస్ మోయిజ్ పై పట్టణ పోలీస్ స్టేషన్లో 11(హత్య, హత్యాయత్నం, ఏఆర్ఎంఎస్, ఏ సిటీ, బెదిరింపులకు పాల్పడిన,యూట్యూబ్ చానల్ వేదికగా వ్యక్తిని విచక్షణారహితంగా కొట్టడం మొదలగు కేసులల్లో నిందుతునిగా ఉండి రౌడి షీటర్ ఉన్నపటికీ కూడా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతు ప్రజా శాంతికి,సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తూన్నాడన్న పిర్యాదుల మేరకు అతనిపై తెలంగాణా సామాజిక వ్యతిరేక ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం కింద, 1980 ప్రకారం జిల్లా నుండి ఆరు నెల పాటుగా బహిష్కరించడం జరిగిందని,జిల్లాలో ఎక్కడైనా కనపడితే అతని సమాచారం పోలీస్ వారికి అందించాలన్నారు. జిల్లాలో అసాంఘిక ,చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజా శాంతికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .

## ధర్మారంలో ప్రముఖ వ్యాపారి గుండెపోటుతో మృతి

**ధర్మారం,ప్రభాత వార్త:**



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం లో ప్రముఖ బాలాజీ ఫెర్టిలైజర్ షాప్ యజమాని జీడిగ కిషన్ వయసు 76 సంవత్సరాలు మంగళవారం ఉదయం గుండెపోటుతో అకాల మరణం చెందారు. జగిత్యాల జిల్లా కుక్కల గూడూరు కు చెందిన కిషన్ దాదాపు 40 సంవత్సరాల క్రితం నుండి ధర్మారంలో ఫెర్టిలైజర్ షాపు నిర్వహిస్తున్నాడు, రైతులకు ఎంతో సేవలు అందించాడు. ధర్మారం మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఆర్యవైశ్యులకు ఎంతో సేవలు అందించాడు, వ్యాపారస్తులకు తోడునీడగా నిలిచాడు, ఆయన భౌతిక గాయానికి పలువురు వ్యాపారస్తులు, నాయకులు, రైతులు, సందర్శించి నివాళులు అర్పించారు.

## హత్య కేసులో మరో నిందితుడు అరెస్ట్

**ధర్మపురి ప్రభాతవార్త:**



గత నెల ధర్మపురి మండలం నేరెళ్ళ గ్రామ శివారులో జరిగిన హత్య కేసులో అదే సమయంలో ఇరువురి నిందితులను అరెస్ట్ చేయగా, మంగళ వారం మెరుగు లస్మయ్య అనే మరో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి ఇట్టి కేసుకు సంబంధించి వివరిస్తూ, హత్య జరిగిన కొద్ది రోజుల్లోనే ఇరువురు నిందితులైన నేరెళ్ల గోపాల్, గండికోట శేఖర్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని, ఇట్టి హత్యకు నేరెళ్ల గ్రామానికి చెందిన మెరుగు లస్మయ్యకు సైతం సంబంధం ఉందని నిర్ధారణ కావడంతో అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే సంజయ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకోబోం

కోరుట్ల, ప్రభాతవార్త :



రాష్ట్ర పౌర సరఫరాలు భారీ నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శిస్తే ఊరుకోబోమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు. పట్టణంలోని కృష్ణారావు స్వగృహ జువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డికి టీఎంసీ అంటే తెలవదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నీకు మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు ప్రజా సమస్యల పట్ల ఏమాత్రం అవగాహన ఉందో ప్రజలందరికీ తెలుసు అని గతంలో ఓ పత్రిక ప్రతినిధి కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించి మీ ల్యాండ్ మార్క్ ఏమిటి అని ప్రశ్నిస్తే నీళ్లు నమిలి ఏ జవాబు చెప్పలేని నీ అసమర్థత ప్రజలందరూ చూశారని, మీ అసమర్థత గురించి తెలియని వాళ్ళు ఎవరూ లేరన్నారు. భారతీయ వాయు సేనలో పైలట్ గా యుద్ధ విమానాలు నడిపిదేశానికి మహోన్నతమైన సేవలందించిన గొప్ప వ్యక్తి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గతంలో 15 సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా ఉన్న మీ తండ్రి ఇద్దరు కలిసి ప్రజలను దోచుకోవడం తప్ప ప్రజలకు ఏమి చేశారో చెప్పగలవా అని మీరు చేసిన ఏ ఒక్క పని అయినా చూపించగలవా అని ప్రశ్నించారు. కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన షుగర్ ఫ్యాక్టరీని మూసి వేయించిన ఘనత మీది అలాంటి మీరా మాట్లాడేది కోరుట్ల నియోజకవర్గం లో మీరు ఏ పని గురించి అయినా చెప్పగలరా ఇప్పటికైనాఅభివృద్ధి కి సంబందించిన ఒక ల్యాండ్ మార్క్ ఉందా అని అని జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల ప్రభాకర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నజ్జు ఎంబేరి సత్యనారాయణ లింబాద్రి తోట గంగాధర్ సోగ్రాభి లక్ష్మణ్ దశరథం దయాకర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## కెసిఆర్ కాలనీని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణ శివారులో గల కెసిఆర్ కాలనీని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి లు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కెసిఆర్ కాలనీలో నివసిస్తున్న ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని ఇప్పటివరకు తమకు ఇండ్ల పట్టాలు కూడా ఇవ్వలేదని జువ్వాడి కృష్ణారావుకు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, నాయకులు పుప్పాల ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నజ్జు లక్ష్మణ్ కెసిఆర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## రామకృష్ణ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని రామకృష్ణ జూనియర్ కళాశాల వారి ఫేర్వెల్ డే "విగామ ఫెస్ట్ "వేడుకలను కటకం సంగయ్య ఫంక్షన్ హాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఇంటర్మీడియట్ అనేది ఒక కీలకమైన దశ అని, ఇంటర్మీడియట్లో ఎవరైతే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవడం జరుగుతుందో వారు భవిష్యత్తులో మంచి స్థానాన్ని అధిరోహించడం జరుగుతుందన్నారు. పిల్లలు ఎవరు కూడా చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలని, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాడబడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సకినాల రాజు సిబ్బంది లావణ్య సంతోష్ నాగరాజు మహేష్ మనోహర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ గురించి మాట్లాడే అధికారం మనువాదులకు లేదు

కోరుట్ల, ప్రభాతవార్త:



ప్రజా కళాకారుడు, యుద్ధనౌక పార్టీ వ్యవస్థాపకులు, ప్రజల గుండెచప్పుడు స్వర్గీయ గుమ్మడి గద్దర్ గురించి మాట్లాడే అధికారం మనువాదులకు లేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఎందుకు ఇవ్వాలని అనడం సరికాదన్నారు. బండి సంజయ్ గద్దర్ పేరు తీసే అధికారం లేదన్నారు. మనువాదులు దేశంలో కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. అలాంటి వారికి వారి ప్రభుత్వం అవార్డులు, రివార్డులు, పదవులు ఇస్తుందని విమర్శించారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ఇస్తే తాము సంతోషిస్తున్నామని, గద్దర్ గురించి అవమానించే విధంగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు రాష్ట్ర భూమయ్య, ఉయ్యాల నరసయ్య ,బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు గురు మంతుల సత్తయ్య, నాయకులు సిరికొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

## 60 ఫిట్ మెంట్ తో కూడిన పి.ఆర్.సి ప్రకటించాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయులకు 60 శాతం తో కూడిన పి.ఆర్.సి వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ డి.ఎ లను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అన్నారు. మంగళవారం కోరుట్ల మండలం లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా మోహన్ రావు పేట్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయ పన్ను పరిమితిని 15 లక్షలకు పెంచాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, రాష్ట్రంలో సర్వీసు రూల్స్ రూపొందించి యం.ఈ.వో, డిప్యూటీ ఈ.వో, డైట్ లెక్చరర్ పోస్టుల ను పదోన్నతులతో భర్తీ చేయాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయి గెజిటెడ్ హోదా లభించని ఉపాధ్యాయులందరికి గెజిటెడ్ హోదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించాలని, 1/2005 ఆక్ట్ రద్దు చేసి పదోన్నతి పొందిన తెలుగు హిందీ భాషోపాధ్యాలకు నియామకం తేది నుండి నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు కటుకం నరేందర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు అన్యారంబట్ల సూర్య నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు సంపతి నారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ కటుకోజ్వల మనోహరచారి, జమన్జ్యోతి శ్రీధర్, శ్రీనివాస్, రాంమోహన్, శ్రీనివాస స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కార్గో లాజిస్టిక్ సేవలపై అవగాహన ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త:

కోరుట్ల పట్టణంలో కార్గో లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు సార్ గారి ఆధ్వర్యంలో కరీంనగర్ రీజినల్ మార్కెటింగ్ టీం తో కార్గో సేవల పైన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వ్యాపార సంస్థలు, ప్రతి షాప్ షాప్ కి కార్గో సేవలను వివరిస్తూ వారికి హోమ్ డెలివరీ పాంప్లెట్లను పంచుతూ ఆటో ద్వారా సమాచారం అందజేశారు. కోరుట్ల పట్టణం నుండి ఎక్కువ మొత్తంలో పార్సల్ బుక్ చేసిన కస్టమర్లని గుర్తించి వారికి డిపో మేనేజర్ మనోహర్ గారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. కార్గో లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు గారు మాట్లాడుతూ పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ కార్గో లాజిస్టిక్స్ సేవలను వినియోగించు కోవాలని సూచించారు. హైదరాబాదులో హోమ్ డెలివరీ సదుపాయం ప్రవేశపెట్టబడిందని, కావున ప్రతి ఒక్కరూ మీయొక్క పిల్లలకు ఉద్యోగస్తులకు పిండి వంటకాలు బియ్యం, ఇతరత్రా అన్ని రకాల వస్తువులను పంపించుకొని మా యొక్క సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రీజియన్ మార్కెటింగ్ టీం సభ్యులు పాల్గొన్నారు.



## మంత్రికి పుష్పగుచ్చం అందజేసిన ఎమ్మెల్యే

మేడిపల్లి, ప్రభాతవార్త:



దావూస్ పర్యటన ముగించుకొని తెలంగాణకు వచ్చిన ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబును వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి మేడిపల్లి మండల మాజీ జెడ్పిటిసి కుందారపు జలంధర్ తదిత రులున్నారు.

## అపార్ స్పీడ్ కోసం మన్నెగూడెం ప్రయివేట్ స్కూల్స్‌లో అవగాహన

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో రెండు ప్రైవేట్ స్కూల్ లో శ్రీ సరస్వతి విద్యా మందిర్ తుకారం విద్యాలయం పాఠశాలలకు స్కూల్ కాంప్లెక్స్ గెజిటెడ్ జడ్పీహెచ్ఎస్ కల్వకోట అందె రాజేంద్ర ప్రసాద్ విజిట్ చేసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ దాసరి పరంధామ్, తోగిటి జగదీశ్వర్ లు అపార్ ఐడి గురించి వాటి ఉపయోగాల గురించి చెప్తూ తొందరగా కంప్లీట్ చేయండని వివరించడం జరిగింది. అనంతరం 4వ తరగతి పిల్లల వద్దకు వెళ్లి వారిని మాథ్స్ అంటే ఏమిటి అని అడిగి, వారికి క్లాస్ లో మాథ్స్ గురించి క్లాస్ చెప్పారు. ఆ తరువాత పిల్లలను ప్రశ్నలు వేయాగా సమాధానాలు చెప్పిన వారిని అభినందించారు. అడ్మిసన్ రిజిస్టార్స్ , అటెండెన్స్ రిజిస్టార్స్, మరియు జనరల్ రిజిస్టార్స్ చూసి వాటిని ఏవిదంగా వ్రాయలో సూచించారు. ప్రధానోపాధ్యాయులు పరంధామ్ గారు స్కూల్ విజిట్ చేసినందుకు, సలహాలు ఇచ్చినందుకు రాజేంద్ర ప్రసాద్ కు ధన్యవాదములు తెలిపారు. రాజేంద్రప్రసాద్ పాటు ఎంఆర్‌పి అయినా బండ్ల రాధ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కెరీర్ గార్డెన్స్ మోటివేషన్ క్లాస్ నిర్వహణ

**-పేదరికం చదువుకు అడ్డురాదు**

**-సామాజిక సేవకులు రేణిగుంట రమేష్**

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీరుపూర్ మండల్, తుంగూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మాదకద్రవ్యాల నివారణపై మంగళవారం సామాజిక సేవకులు రేణిగుంట రమేష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ ట్రైనర్ ధర్మపురి కి చెందిన సామాజిక సేవకులు రేణిగుంట రమేష్ మాట్లాడుతూ సమాజంలో ఉన్నత లక్ష్యాలు సాధించిన వారిలో చాలామంది పేద కుటుంబం నుండి వచ్చిన వారేనని , చదువుకు పేదరికం అడ్డు రాదని అన్నారు. విద్యార్థి దశలో కొన్ని సంవత్సరాలు కష్టపడితే, భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుందని, క్రమశిక్షణ, ఏకాగ్రతతో పాటు నిబద్ధతతో కష్టపడితే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని సూచించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకూడదని, ఒక్కసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే, జీవితం వృధా అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన శ్రీకృష్ణ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ ఒగుల అజయ్ పాఠశాల విద్యార్థుల కోసం టెంట్ ను బహుకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగభూషణం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. భాస్కర్ రెడ్డి, తుంగూరు యువకులు సామాజిక సేవకులు ఆడెపు వెంకటేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాయికల్ మున్సిపాలిటీ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే

**జగిత్యాల తొలి జడ్పీ చైర్మెన్ దావా వసంతసురేష్**

రాయికల్ ప్రభాతవార్త :



బుధవారం రాయికల్ పట్టణంలో మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాయికల్ ను గ్రామం నుండి పట్టణంగా మార్చిన ఘనత కవతక్క గారిది. ..మొదటి సారి రాయికల్ మున్సిపాలిటీకి ఎన్నికైన పాలకవర్గం చిరస్థాయి గా చరిత్రలో నిలిచిపోతుంది. కౌన్సిలర్ అందరు మున్సిపాలిటీ వర్కర్ తూ పాటు పరిశుభ్రత లో, సెంట్రల్ లైటింగ్, మినీ ట్యాంక్ బండ్, ఎలా ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి ఆర్థిక వనరుల సమకూర్చిన కెసిఆర్ గారికి కవిత గారికి ధన్య వాదాలు. ..ఇప్పటికీ రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేస్తున్న పనులు అన్ని కవితక్క మంజూరు చేసిన నిధులే అని అన్నారు. ..రాయికల్ పట్టణ మున్సిపల్ నూతన భవనం కూడా కవితక్క గారు మంజూరు చేసిన నిధులె... ..ఏడాది కాలం పూర్తి అయిన కూడా ఆరు పథకాలకు ఏవి..? ..పెన్షన్ పెంపు చేస్తాం అన్నారు , రుమాఫీ పూర్తి కాలేదు, యువ వికాసం కింద స్కూటీ లేదు.. మాటలు నీటి మూటలైనాయి.. జనవరి 26 కి రైతు భరోసా ఇస్తం అన్నారు.. ఇప్పటికి లేదు.. దుర్మార్గపు పాలన కాంగ్రెస్ ది, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాదు, సొంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గారు పార్టీ మారారు. అభివృద్ధి కోసం పోయిన అన్న ఎమ్మెల్యే ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపెట్టూ అని అన్నారు. ..అనంతరం రాయికల్ మున్సిపాలిటీకి కృషి చేసిన కవితక్క గారికి నాయకులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది. ప్రెస్ మీట్ అనంతరం రాయికల్ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ అధ్యక్షులు వసరి రవి, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ కోశాక అధికారి మచ్చ శేఖర్ మరియు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్ ,బర్కం మల్లేష్, మాజీ తిలీది చైర్మన్లు ఎలగందుల ఉదయశ్రీ, మారంపెల్లి రాణి , మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేష్ గాడ్, సాయి కూమర్, సువర్ణ సత్యనారాయణ, మాజీ లీశిగిది దొంతి నాగరాజు, మండల సమన్వయ సమితి సభ్యులు కంటే గంగారం, మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ కో ఆప్షన్ మెంబర్ సోహైల్, క్లీ విభాగం అధ్యక్షులు నీరటి శ్రీను, యువజన విభాగం నాయకులు అభికృష్ణ, కోల కుమార్ ,నాయకులు ప్రతాప్ రెడ్డి, రొట్టే శ్రీను, బాబా, లక్ష్మీ ,రాంచంద్రం, మహేష్ , వినోద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# ప్రభుత్వానికి ప్రజలకు వారధి పాత్రికేయులు

**-జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ వసంత**

రాయికల్ ప్రభాతవార్త :



ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు నిలుస్తున్నారని జిల్లా పరిషత్ తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన పాలకవర్గ కమిటీ సభ్యులను మంగళవారం తాను కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నది కేవలం పాత్రికేయులేనని ఆమె అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పాత్రికేయులు అందరికీ ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమం చేయడానికి తమ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని, పాత్రికేయులు సహకారం అందివ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ప్రెస్ క్లబ్ జెఎసి అధ్యక్షులు వాసరీ రవి ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగిడి శంకరయ్య, సీనియర్ పాత్రికేయులు సయ్యద్ రసూల్ ,ఏనుగంటి రవి, వాసం లింబాద్రి, అనుపురంలింబాద్రి గౌడ్, పాత్రికేయులు మాణిక్యం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామం లో మగళవారం రోజున ఉచిత పశువైద్య శిబిరాన్ని జిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.లక్ష్మి మనో హర్ ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ శీలి మనోహర్ మాట్లాడుతూ పాడి పశువులకు సమీకృత ఆహారం అందించడం ద్వారా అధిక పాల దిగుబడి పొందవచ్చని రైతులకు తెలిపారు దూడల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు పాడి గేదెలకు ఖనిజ లవణ మిశ్రమం విటమిన్ మిశ్రమం పంపిణీ చేశారు సుమారు 80 పశువులకు చికిత్స చేసినట్లు పశు వైద్య అధికారి డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది లిలీతి లు ఎం.నాగేందర్ తి.రవీందర్ జుతి రమేష్ కార్యాలయ సిబ్బంది బక్కయ్య పోచయ్య అహ్మాద్ గ్రామ రైతులు పాల్గొన్నారు

# వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుని మాజీ మంత్రులుజి. రాజేశం గౌడ్" సుద్దాల దేవయ్య, నేరెళ్ల ఆంజనేయులు తో పాటు మాజీ వర్క్ బోర్డ్ చైర్మన్ మీర్ యూసఫ్ అలీ మర్యాదపూర్వకంగా కలిసినారు మాజీ శాసనసభ్యుల సంఘం తరపున మాజీ ఎమ్మెల్యేల సమస్యలను విన్నవించారు. ఈ విషయం పట్ల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా స్పందించడం జరిగింది.

# బాలికల హాస్టల్ లో ప్రభుత్వ వైద్య శిబిరం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలికల వసతిగృహం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల ఆరోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వసతి గృహంలోని విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు టిబి నిక్షయ్ శివిర్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా క్షయ వ్యాధి మీద వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసీజెస్, వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద, డ్రై డే మీద అవగాహన కల్పించడం జరిగింది. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థినులకు మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సౌందర్య, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, అరుణ, ఆరోగ్య శాఖ సిబ్బంది సాజిదా, రామకృష్ణ, నరేందర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో - బేటి పడావో దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**-అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

బేటి బచావో - బేటి పడవో కార్యక్రమాన్ని పప్రారంబించి 10 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని మంగళ వారం జిల్లా సమీకృత కార్యాలయాల సమూహం లో మిషన్ శక్తి పథకం , మహిళా సాధికారత కేంద్రం , మహిళా శిశు సంక్షేమ శాఖ అద్వర్యం లో ఆదనపు కలెక్టర్ గౌతం రెడ్డి అధ్యక్షతన బేటి బచావో - బేటి పడవో కార్యక్రమాల పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జిల్లా స్థాయి అధికారులు తో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారుల తో దశాబ్ది కాలాన్ని పురస్కరించుకొని ఈ నెల 22 నుండి మార్చ్ 08 వరకు 6 వారాల చేయనున్న కార్యక్రమాల అమలు గురించి ప్రణాళిక వివరించారు.. ఈ సందర్భంగా ప్రణాళిక గోడ పత్రికను అవిస్కరించారు. . ఈ కార్యక్రం లో జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే. ప్రమోద్ ,జిల్లా ఇంటర్ మీడియాట్ అధికారి నారాయణ, ఎస్ సిఅభివృద్ధి అధికారి, రాజ్ కుమార్, జిల్లా ఉపాది కల్పన అధికారి సత్యమ్మ, మైనారిటీ వెల్ఫేర్ అధికారి చిత్రు , జిల్లా విద్యాధికారి కే. రాము , ఐ సి డి ఎస్ సి డి పి వోలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు .



# రాజకీయ కక్షతోనే బీసీ యువకులపై అక్రమ కేసులు

మల్లాపూర్, ప్రభాతవార్త:



బీసీ లను రాజకీయంగా అణదొక్కే కుట్ర తోనే బీసీలపై అక్రమ కేసులు పెట్టారని, బీసీల జోలికి వస్తే ఊరుకోమని, అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి లేకపోతే ఛలో మల్లాపూర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం అని బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయ కక్షతోనే బీసీ యువకుల మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇది కేవలం బిసిలను రాజకీయంగా అణగదొక్కే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తుందని రాజారామ్ యాదవ్ విమర్శించాడు. మల్లాపూర్ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన గ్రామసభలో ప్రభుత్వ హామీలను అమలుపరచాలని, హామీ ఇచ్చిన పథకాలు రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఆసరా పింఛన్లు, మహిళలకు ఆర్థిక సాయం ఏమైందని అధికారులను ప్రశ్నించినందుకు బిసి యువకులపైన అక్రమంగా స్థానిక కాంగ్రెస్ నాయకుడు జలపతి రెడ్డి బిసి యువకులైన రవి యాదవ్, శరత్ గౌడ్, లింగ స్వామి గౌడ్, మల్లేష్ యాదవులపై కక్ష గట్టి అక్రమంగా అట్రాసిటీ కేసులు పెట్టడాన్ని రాజారామ్ యాదవ్ తీవ్రంగా ఖండించాడు. అదే విధంగా గతంలో కూడా మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలోని ఐదుగురు యాదవ యువకుల మీద అట్రాసిటీ కేసులు పెట్టించి జైలుకు పంపించిన జలపతి రెడ్డి తీరును తీవ్రంగా తప్పుబట్టారు.భవిష్యత్ లో బిసిలపైన అక్రమంగా కేసులు బనాయిస్తే బిసి సంఘాల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని రాజారాం యాదవ్ హెచ్చరించారు. తక్షణమే బిసి యువకులపైనా పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోకుంటే వేలాది బిసి యువకులు, బిసి సంఘాలతో చలో మల్లాపూర్ కి పిలుపు నిస్తామని రాజారామ్ యాదవ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టి జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, బిసి జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి రాజు, గౌడసంఘం నాయకులు దేగం యాదా గౌడ్, రామా గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ రాజమల్లు , మాజీ ఎంపీపీ తొగిటి అంజయ్య, సీనియర్ జర్నలిస్ట్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చలో మెట్‌పల్లి బౌద్ధ మహా సభ విజయవంతం చేయండి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ నిజాంబాద్ జిల్లాల నుండి పల్లె పల్లె నుండి బుద్ధిష్టు సభ్యులు సభకు రావాలని కోరుతూ మంగళవారం మెట్పల్లి అంబేద్కర్ పార్కులో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ బౌద్ధ సభ కార్యక్రమంలో బీహార్ రాష్ట్రము నుండి వచ్చిన బౌద్ధగురువులు బంతే సత్య బోధి, బంతే నాగ్ ధమ్మ రక్షక్, బుద్ధా రతన్ బుద్ధుడి బోధనలపై బోధన చేస్తారు,ఇతర జిల్లాల నుండి వస్తున్న బౌద్ధ వాదులు ప్రసంగిస్తారు.డా., అంబేద్కర్ రచించిన బుద్ధ అండ్ దమ్మ తెలుగు అనువాద పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నవయాన బుద్దిస్ట్ సొసైటీ అధ్యక్షులు నీరటి నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దయ్య రఘు,గోరుమంతుల సురేందర్, వెల్పుల్ల సాగర్, పాలెం అశోక్,మోర్తాడ్ రాజు, తదితరులు పాల్గొన్నారు..

## మల్లాపూర్‌లో సంబరాలు జరుపుకున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

మల్లాపూర్, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించడంతో మల్లాపూర్ మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అనేక సామాజిక ఉద్యమాలు నడిపి తనవంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని, 1994లో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని స్థాపించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కొరకు పోరాటం చేశారని అన్నారు. 30 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో ఎన్నడూ పదవులను ఆశించకుండా ప్రజల వైపు నిలిచి అనేక సామాజిక ఉద్యమాలను నడిపారని అన్నారు. ఆయనకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల మాదిగ సంఘాలు ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య మాదిగ, ఏఎంసి డైరెక్టర్ నూతిపల్లి రాజం,పెద్దిరెడ్డి లక్ష్మణ్, ఎర్ర రమేష్,మాట్ల సోమయ్య, నల్ల రాజేశ్వర్, మాట్ల శ్రీనివాస్, నల్ల లక్ష్మతి, మాట్ల శేఖర్, ఆకుతోట రంజిత్, మాట్ల ఆంజనేయులు, కనక సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**-7 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ**

మేడిపల్లి, ప్రభాతవార్త:

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల రోడ్ల మరమ్మతులకు(లీళిళి గ్రాంట్) 7 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ పంచాయతీ రాజ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.మేడిపల్లి మండలం కొండాపూర్, ఒడ్యాడ్ గ్రామాల మధ్య రోడ్డు, బ్రిడ్జికి 7 కోట్లు, కొండాపూర్ ఒడ్యాడు ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి,పలు రోడ్ల మరమ్మతులకై రూ. 7 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఇందుకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## రహదారి నిర్మాణాలకు నిధులు మంజూరు

చందుర్తి జనవరి 28 ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో రోడ్ల మరమ్మతులకు(ఎంఆర్ఆర్ గ్రాంట్) నుండి 2 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు, చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామం నుండి ఎన్గల్ గ్రామం వరకు రోడ్డు మరమ్మత్తుకు పంచాయతీరాజ్ నుండి 1 కోటి 50 లక్షలు, మూడపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి నర్సింగాపూర్ (ఎస్సీ కాలనీ) వరకు రోడ్డు మరమ్మతులకు 1 కోటి 20 లక్షల మంజూరు అయినట్లు తెలిపారు, చందుర్తి మండల ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రహదారులకు 2 కోట్ల 70 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 30న మండలంలో ఎమ్మెల్యే పర్యటన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి ఈనెల 30న పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు పర్యటి స్తున్నట్లు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ . అన్నారు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్యలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధికార్యక్రమాలకుశంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉన్నందున మండలంలోని ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో , మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, , నాయకులు ఎండి మునీర్, అల్లం దేవేందర్, బంగారు రమేష్, మాదాసి సతీష్, ఆరెల్లి రమేష్, చలిగంటి రామచంద్రం, కేతిపెల్లి నరసింహారెడ్డి, మొండయ్య, ఎనుగంటి రవి, తదితరులు ఉన్నారు.

# మెట్‌పల్లి వార్త

## అసత్యాలు మాట్లాడటం మానుకోవాలి

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలకేంద్రం లో ఇటీవల జరిగిన గ్రామసభలో గొడవలో అన్ని వర్గాల వారి మీద కేసులు నమోదయ్యాయని,ఒక్క నాయకున్నీ టార్గెట్ చేసి బీసీ నాయకులు అసత్యాలు మాట్లాడటం మానుకోవాలని బి సి సెల్ మండల అధ్యక్షులు వర్ర సురేష్ అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతు గ్రామసభలో బి ఆర్ ఎస్ వారు చేసిన అల్లరి పై ఏ ఎం సి చైర్మన్ భర్త ప్రశ్నించగా ..బిఆర్ ఎస్ నాయకులు చైర్మన్ భర్త ను దూషించారని, తను మానసికంగా కృంగిపోయి వారిపై పోలీస్ కేసు పెట్టడం జరిగిందను అట్టికేసులు లో రెడ్డిలు, గౌడ్ లు ,గొల్లలు ఉన్నారని కొంతమంది బీసీల పై కేస్ పెట్టించాడని కాంగ్రెస్ నాయకుడు ఎలాల జలపతి రెడ్డి ని బదనం చేయడం సరికాదని అన్నారు. ఇందులో ఓ సి లు కూడా వున్నారు ఇది రాష్ట్ర నాయకులు రాజా రామ్ యాదవ్ కు కనబడటం లేదా ,ఇది కేవలం రాజకీయం చేయడానికే నని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల రాజన్న, మరిపెల్లి మల్లయ్య, బోదాసు నర్సా రెడ్డి, ఇసపెల్లి రాఘవులు, గుండ రాజేందర్, కిషన్ గౌడ్, వేముల ఆనంద్ గౌడ్, గున్నాల శ్రీనివాస్, బండమీది రాజు యాదవ్, రాజ మల్లయ్య యాదవ్, గోల్కొండ రమేష్, పలు గ్రామాల బీసీ నాయకులు పాల్గొన్నారు.

## యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వెంకటేశ్వర టెంపుల్ ఆవరణలో మండల యాదవుల సమక్షంలో అఖిల భారత యాదవ మహా సభ 2025 క్యాలెండర్ ను యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారం యాదవ్ మంగళవారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ లక్కం మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షులు సంఘ గంగరాజం, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రెబ్బస్ రాజేందర్, బైరి రవికుమార్ తొట్ల రవి, పోతార్ల ప్రవీణ్ తొట్ల మహేందర్ కంటె నరసయ్య, సంపతి హరీష్, బైరి రాజకుమార్ సోకాని శ్రీను, సంఘ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మెట్పల్లి తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రెడ్డిశెట్టి శ్రీనివాస్ కు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా..తహసీల్దార్ కార్యాల యంలో జగ్గాసాగర్ గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కట్ట ఉమేష్ , నాయకులు పుల్ల జగన్ గౌడ్, డాకురి వెంకటేష్, గొల్లపల్లి రాజేందర్ , యాసిన్ , గోపు మురళి , పుల్ల కిష్టయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకుల వద్ద పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

### అదనపు ఎస్పీ చంద్రయ్య

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలోనే బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం సెంటర్ లో వద్ద భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని అదనపు ఎస్పీ చంద్రయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు ఎస్పీ చంద్రయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం భద్రతా ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమీక్షించారు . ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ బ్యాంకులు ,ఏటీఎం కేంద్రాల వద్ద ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ఉత్తమం అని అన్నారు. బ్యాంకు బ్రాంచ్, ఏటిఎం కేంద్రాలు నిర్దేశిత భద్రత ప్రమాణాల పాటించాలని సూచించారు. ప్రతి బ్యాంక్ బ్రాంచ్ వద్ద ఎలక్ట్రానిక్ అలారం సిస్టం అందుబాటులో ఉండాలని, బ్యాంకు కార్యాలయాలు, ఏటిఎం సెంటర్ వద్ద తప్పని సరిగా పని చేసే సీసీ కెమెరాలు ఉండాలని పేర్కొన్నారు. ఏటీఎం సెంటర్ లోపల మాత్రమే కాకుండా బయట కూడా సీసీ కెమెరాలు ఉండాలని అన్నారు . ఏటిఎం సెంటర్ వద్ద సెక్యూరిటీ గార్డ్ లను అప్రమత్తంగా ఉండాలని, చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అదనపు ఎస్పీ తెలిపారు. బ్యాంకుకు సంబంధించి క్యాష్, గోల్డ్ లాకర్స్ తాళాలు డూప్లికేట్ ఉండకుండా చూడాలని అన్నారు. బ్యాంకు కార్యాలయంలో స్టేషనరీ రూమ్, డైనింగ్ మొదలగు అన్ని రకాల రూమ్ లను క్లోజ్ చేయాలని అన్నారు. బ్యాంకు వద్ద భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అతను భద్రత వ్యవహారాలు తప్ప మిగిలిన ఎటువంటి పనులు చేసేందుకు వీలు లేదని అన్నారు. బ్యాంకులలోకి ఎటువంటి ప్రమాదకరమైన వస్తువులు, ఆయుధాలు అనుమతించడానికి వీలులేదని అన్నారు. హెల్మెట్, మాస్క్ వంటివి బ్యాంకులలో నిషేధించాలని అన్నారు. బ్యాంకు వద్ద ఏదైనా సమస్య వస్తే అలారం సిస్టం నుంచి నేరుగా పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, బ్యాంక్ కంట్రోలర్స్, బ్యాంక్ మేనేజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ప్రయాణికులకు సురక్షిత ,భద్రత ప్రయాణం ముఖ్యం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



ఆటోలలో ప్రయాణించే వారికి భద్రత మరియు సురక్షిత ప్రయాణము ముఖ్యమని స్థానిక ఎసై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు . జిల్లా ఎస్పీ సూచనల మేరకు ప్రయాణికుల సురక్షిత,భద్రత కోసం ప్రయాణికుల రక్షణ దృష్ట్యా మండలంలోని 80 ఆటో ప్యాసింజర్ వాహనాలకు "అభయ యాప్ " అనే క్యూఆర్ కోడ్ అనుసంధానం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో సురక్షితం లేదు అని భావించి ఏదైనా సంఘటనలను ఎదుర్కొన్నపుడు ఆటోకి ముద్రించిన "క్యూ అర్ కోడ్"ను స్కాన్ చేయాలని పేర్కొన్నారు . స్కాన్ చేయగానే వెంటనే డ్రైవర్ , ఫోటో వివరాలతో పాటుగా వాహనంకి సంబంధించిన వివరాలు వస్తాయన్నారు . స్కాన్ చేసిన వ్యక్తి ఫోన్ నెంబర్ యాప్ లో ఎంట్రీ చేసి ట్రేస్ ద లొకేషన్ అని ఎంట్రీ చేయగానే వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు.ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుందని, ఆటోలో ఎక్కినప్పటి నుండి దిగేంతవరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుందన్నారు . కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీపంలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకొని తగు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో సిబ్బంది , ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మాండవ్య నది తీరాన మాఘమావాస్య జాతర

### నేడు మల్లారెడ్డిపేటలో శ్రీ వీరాంజనేయ జాతర

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రకృతి సోయగాలతో కనువిందు చేసే పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయత ఉట్టిపడే ఆహ్లాద వాతావరణం లో గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని మాండవ్య నది తీరాన వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి జాతర బుధవారము కన్నుల పండువగా సాగనుంది. ప్రతి ఏటా మాఘమావాస్య పర్వదినాన ఇక్కడ అంగరంగ వైభవంగా జాతర జరగనుంది. జాతర పురస్కరించుకొని ఆలయం రంగు రంగులతో ముస్తాబయింది. పరిసర ప్రాంతాలకు చెందిన వేలాదిమంది భక్తులు శ్రీ వీరాంజనేయ స్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకొని జాతర వేడుకలలో పాల్గొంటారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా సజీవ విగ్రహరూపాలున్న ఆలయం కాకతీయుల కాలం నాడు నిర్మించినట్లుగా చెబుతారు. అతి ప్రాచీన ఆలయం ఈ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధి చెందింది. రెండంతస్తుల రాతి కట్టడంతో శివరామ కేశవులకు నిలయమై, దైవ దర్శనానికి వచ్చే భక్తుల విడిదికై అప్ప ట్లోనే ఇక్కడ గదులను నిర్మించారు. ఎగువ మానేరు రెండు పాయ లుగా చీలిపోయి ఆ మధ్యలో ఎత్తయిన బండరాయిపై ఆలయం నెలకొని ఉంది. 216 ఫీట్ల ఎత్తయిన పెద్ద రాతి స్తంభాలతో ఆలయం నిర్మించారు.

ఆలయ సముదాయంలోని దేవతా విగ్రహాలు, శివాలయం ముందున్న నంది విగ్రహం నాటి శిల్పకళా చాతుర్యాన్ని చాటి చెబుతున్నాయి. ఈ గ్రామానికి భీముని మల్లారెడ్డిపేట పేరును ప్రసాదించిన కాలం నుండి ఒక కథ ప్రచారంలో ఉంది. మహా భారత కాలం లో పంచ పాండవులు వనవాసం చేస్తూ ఇక్కడి నది పరిసర ప్రాం తాలకు





వచ్చినట్లు ఈ ప్రాంతం వారు చెబుతుంటారు. వారు ఆటాడుతుండగా ఒక వస్తు (బంతి) వచ్చి రెండు బండల మధ్య పడిపోగా భీముడు ఆ బండను బలంగా పైకి ఎత్తి ఇరికిన బంతిని తీసినట్లు ఇక్కడివారు అంటుంటారు. అందుకు నిదర్శనం గా ఇక్కడ ఉన్న రాతి గుహను చూపిస్తారు. అప్పటి నుండి గ్రామానికి భీముని మల్లారెడ్డిపేట పేరు వచ్చినట్లు పూర్వీకులు పేర్కొంటారు. ఇక్కడి వీరాంజనేయ స్వామి 10 ఫిట్ల ఎత్తు కలిగి నిట్ట నిలువుగా ఎలాంటి ఆధారం లేకుండా నిలబడి గంభీర పటనములో కనిపిస్తాడు. ఇక్కడి విగ్రహ స్థాపనకు విశిష్టత ఉందని చెబుతారు. జీవ గల ఉట్టిపడేలా రాష్ట్రంలోనే ఎక్కడ కనిపించిన టువంటి నిరాధారమైన గంభీర ముఖ వందనంతో కనిపించే ఆంజనేయ స్వామి విగ్రహం ఇక్కడ ఉండడం విశేషం. ప్రతి సంవత్సరం మాఘ మావాస్య రోజున ఇక్కడ వీరాంజనేయ జాతర ఘనంగా జరుపుకుంటారు. ఎంతో మహిమగల ఆలయానికి మామూలు రోజుల్లోనే వందల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని వెళుతుంటారు. హనుమాన్ భక్తులు ఇక్కడే మాలధారణ చేస్తుంటారు. భక్తులు స్నానం చేయడానికి ఇక్కడ ఒక గుండాన్ని అప్పట్లోనే ఏర్పాటు చేశారు. మాఘమావాస్య రోజున పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది భక్తులు గుండంలో స్నానాలు ఆచరించి ఆంజనేయస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని ప్రజలు చేసిన విజ్ఞప్తులు నేటికీ నెరవేరడం లేదు. జాతర పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగులతో తీర్చిదిద్దారు. పరిసర ప్రాంతాల నుండి జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని వెళ్తుంటారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ మణిదీప్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గ్రామస్తులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జాతర పురస్కరించుకొని ఆలయ పరిసరాలు పలు దుకాణాలు వెలసి అప్పుడే జాతర సందడి కనిపిస్తుంది. మండల పరిధిలోని మల్లారెడ్డిపేట తో పాటు మండల కేంద్రంలోని మానేరు నది తీరాన ఉన్న లింగన్నపేట వాగు శివారులో ఘనంగా జరిగే ఆంజనేయస్వామి జాతరకు ఏర్పాటు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకుని జాతరలో పాల్గొన నున్నారు. జాతరకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గోపా ఆధ్వర్యంలో అధ్యక్షుడు నాగల శ్రీనివాస్ స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులు సద్వినియం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. 35 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా పట్టణ కోశాధికారి నాగరాజు , ఈ.సీ మెంబర్ ముత్తయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ 4వ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

బోయినిపల్లి, ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీలలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాల్గవ మహాసభల కరపత్రాలు స్థానిక మోడల్ స్కూల్ కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, మండల నూతన కార్యదర్శి బుర్ర ఉదయ్, అధ్యక్షులు గుండ్ల ఆర్యన్, కళాశాల అధ్యక్ష కార్యదర్శులు చేపూరి భార్గవా రామ్, కాసారం శ్రీనాథ్, రమ్య, శృతి, భార్గవి, సంధ్య, విద్యార్థులు తదితరుల పాల్గొన్నారు.




## అయోడిన్‌పై అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అయోడిన్ లోపం ద్వారా కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అంగన్ వాడి కేంద్రంలో అయోడిన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యుక్త వయసు మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అయోడిన్ లోపం ద్వారా పిల్లల్లో మందబుద్ధి, శారీరక ఎదుగుదల లోపించి గాయిటర్, థైరాయిడ్ వంటి రుగ్మతలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు వివరించారు. గర్భవతులు, పాలిచ్చే తల్లులు, విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు, రొయ్యలు, మరియు కూరగాయలు, పాలు, పెరుగు, నాణ్యమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఐజిడి ద్వారా వివరించారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సంగీత లతోపాటు అంగన్ వాడి ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి అబద్ధాలు చెప్పి ప్రాజెక్ట్ విస్తరణకు పూనుకుంటున్న ఎన్టీపీసీ

**సిపిఐఎంఎల్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఎన్టీపీసీ యాజమాన్యం తప్పుడు నివేదికలు ప్రజాభిప్రాయ సేకరణలో ప్రదర్శించి క్లియరెన్స్ టిఓఆర్ తెచ్చుకున్నారని, మరిన్ని పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి ప్రాజెక్ట్ విస్తరణకు ఎన్టీపీసీ యాజమాన్యం పూనుకుంటుందని సిపిఐఎంఎల్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు. ఎన్టీపీసీలోని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో సిపిఐఎంఎల్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్టీపీసీ సంస్థ ఏర్పాటులో ఇప్పటికే కుందనపల్లి, మల్యాలపల్లి, రాజాపురం, మాతంగికాలనీ, కాజీపల్లి, మొగల్‌పహాడ్, మేడిపల్లి, బుచ్చయ్యపల్లి, కృష్ణానగర్, మల్కాపురం, ఎలుకలపల్లి, వీర్లపల్లి, లక్ష్మీపురం, న్యూ పోరట్‌పలి గ్రామాల ప్రజలు నేటికీ పూర్తిస్థాయి నష్టపరిహారం లేక కుటుంబాలను చిద్రం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రీయ పునరావాసం కల్పించాల్సిన ఎన్టీపీసీ యాజమాన్యం అందుకు విరుద్ధంగా వ్యవహరించిందని మండిపడ్డారు. నేడు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ పూర్తిగా నిర్బంధం నీడలో జరిగినందున దాన్ని రద్దుచేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన తర్వాత ప్రజాభిప్రాయ సేకరణ ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ ఏర్పాటు సందర్భంగా 25 వేల కుటుంబాలు కారు చౌక లో తమ శాశ్వత జీవనాధార వ్యవసాయ భూ ఉపాధిని త్యాగం చేసిన రైతులకు, యువతకు భూసేకరణలో భూమి కోల్పోయిన కారణంగా పట్టుమని 100 ఉద్యోగాలు కూడా ఇవ్వని ఎన్టిపిసి యాజమాన్యం నేడు మరొక్కసారి ప్రజలను మళ్లీ మోసగించేందుకు ముందుకు వస్తున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఎన్టిపిసి యాజమాన్యం చేస్తున్న కుటిల ప్రయత్నాలను తిప్పి కొట్టాలని, ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు తోకల రమేష్, గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, ఆడేపు శంకర్, గూడూరి వైకుంఠం, కలవల రాయమల్లు, తూల్ల శంకర్, ఇనుగాల రాజేశ్వర్ తదితరులున్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త:**



కేంద్ర హోంశాఖ, సహాయ మంత్రి బండి సంజయ్ అహంకార పూరిత మాటల్ని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. మాజీ దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేసి ఈ దేశానికి సేవలందించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ని ఉగ్రవాదితో పోల్చడంపై బండి సంజయ్ వ్యాఖ్యలను జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కేంద్రమంత్రి స్థాయిలో ఉండి ఈ విధంగా మాట్లాడడం నీతిమాలిన చర్య అని యూత్ కాంగ్రెస్ పక్షాన హెచ్చరిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో, ఇందిరమ్మ ఫోటో ఉంటే మీకు ఇల్లు ఇవ్వమని చెప్పడం ఒక దుర్మార్గమైన చర్యగా మేము భావిస్తున్నామని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 100 లో 85 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు అయితే, మీ బిజెపి ప్రభుత్వం 15 శాతం వాటా ఇస్తే మీ ప్రభుత్వం నువ్వు ఏ విధంగా మాట్లాడుతున్నావో తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. అలాగే ప్రజా యుద్ధనౌక గద్దర్ పైన నక్సలైటు, హంతకుడు, బిజెపి భావజాలం లేని వ్యక్తికి మేము ఎలా అవార్డులు ఇస్తామని మీడియా వేదికగా అనడం జరిగిందని తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదివినప్పటికీ విదేశాలలో ఉద్యోగం చేస్తూ బంగారు జీవితాన్ని గడిపే అవకాశం ఉన్నప్పటికీ, పేద ప్రజలు, బడుగు, బలహీన వర్గాల కోసం తన గళంతో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ముఖ్య భూమిక పోషించారు. అలాంటి వాగేయకారుడైన గద్దర్ ని మీరు అవహేళన చేయడం ఏమాత్రం సరికాదని, మీరిచ్చే అవార్డులు, రివార్డులు గద్దర్ లాంటి గొప్ప వ్యక్తికి అవసరం లేదని అన్నారు. వారు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల హృదయాలలో ఉన్నాడని కొనియాడారు. ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని నడుచుకోవాలని బండి సంజయ్ కి సూచించారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న నీవు రాష్ట్రానికి ఏం నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఆదరణను ఓర్వలేక అవాకులు, చేవాకులు మాట్లాడుతున్నావని, నీ అర్థం పర్థం లేని మాటలతో తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నావని, ఇలాగే కొనసాగితే ఖబర్దార్ బండి సంజయ్ యూత్ కాంగ్రెస్ తరపున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్, సంపత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అభిలాష్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, వెంకటేష్, నాయకులు గణేష్, జావిద్, రాజ్ కుమార్, అష్రఫ్, శివ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికావు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ప్రజా యుద్ధనౌక గద్దర్ పద్మశ్రీ అవార్డు విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జీ తిప్పారపు సంపత్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గద్దర్ కు పద్మశ్రీ అవార్డు సిఫార్సును వ్యతిరేకించిన బండి సంజయ్ హోదాకు తగ్గట్టు లేవన్నారు. గద్దర్ దళిత సామాజిక వర్గం మాల కుటుంబంలో పుట్టి తనకోసం ఏ రోజు పనిచేయలేదని, పేద, పీడిత, బడుగు, బలహీన వర్గాల కోసమే ఆయన పోరాటం కొనసాగించారని అన్నారు. గతంలో ప్రభుత్వానికి, మావోయిస్టులకు జరిగిన చర్చలలో కూడా క్రియాశీల పాత్ర పోషించిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా తెలంగాణ నినాదాన్ని తారాస్థాయికి చేర్చేలా వారిలో గద్దర్ కూడా ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. పద్మశ్రీ అవార్డుకు గద్దర్ ఎంపిక చేయడానికి అడ్డుకోవాలని చూస్తే బండి సంజయ్ ఇంటి ముందు దళితులమంతా వెళ్లి చావు డబ్బు కొట్టాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ జీడి రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు అమలులో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకున్నారు. అందులో భాగంగా మంగళవారం గ్రామంలోని లబ్ధిదారులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల నుండి నిధులు వారి ఖాతాలో జమ కావడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుల చిత్రపటాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు వారికి కృతజ్ఞతలతో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పొన్నం ప్రభాకర్ గౌడ్, వొడితల ప్రణవ్ బాబుకి గ్రామస్తులందరూ రుణపడి ఉండాలని తెలుపుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ లుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ మిట్టపల్లి సుభాష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సముద్రాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్తారి, ప్రభాకర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సముద్రాల రమేష్, శ్రీనివాస్, సమ్మయ్య, సురావ సదయ్య, మాజీ వార్డ్ మెంబర్స్ సత్యం, వెంకటేష్, భార్గవ్, ఇసంపల్లి శంకర్, ఎల్లబోయిన శ్రీనివాస్, నాగుర్ల రామయ్య, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవిష్యత్ మొత్తం సాంకేతిక విజ్ఞానమే

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

భవిష్యత్తు మొత్తం ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో కూడుకొని ఉన్నదని ఉస్మానియా యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్. శివ రామకృష్ణ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఆటోమేషన్, రోబోటిక్ విభాగాలు క్రియాశీలకంగా ఉన్నాయని, మ్యానుఫ్యాక్చరింగ్ అనేది యంత్రములు స్వతంత్ర నిర్ణయాలు తీసుకొని వస్తువులను ఉత్పత్తి చేసే విధంగా ఉన్నాయని, అందువలన వస్తు ఉత్పత్తి నాణ్యత పెరుగుతుందని అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ పరిజ్ఞానంను వస్తు ఉత్పత్తి మాత్రమే కాకుండా ఆధునిక వ్యవసాయ రంగం, వైద్య విధానం మొదలగు వాటిల్లో ఉపయోగిస్తున్నారని అన్నారు. అనంతరం డీన్ డాక్టర్ ఎంవి. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో ఇప్పుడు పారిశ్రామిక రంగం ఎంతో అభివృద్ధి చెందుతున్నదని, యంత్రములు స్వతంత్రముగా నిర్ణయాలు తీసుకుంటున్నాయని అన్నారు. ఈ వర్క్ షాప్ లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. కొమురయ్య, డాక్టర్ జి. మల్లయ్య, సహ సమన్వయకర్త డాక్టర్ ఎస్. రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన అంజనీ కుమార్

## చల్మెడ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, సీనియర్ నాయకులు దొంతుల అంజనీకుమార్ తిరిగి తన సొంత పార్టీ బిఆర్ఎస్ పార్టీలోకి మంగళవారం చేరారు. బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన అంజనీ కుమార్ మళ్ళీ తన సొంత పార్టీ బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా అంజనీ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి నేను పార్టీ లో చేరిన 4 రోజులకే అర్థమైంది. రానున్న రోజుల్లో అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమైని నమ్మి పార్టీ లోకి చేరానని తెలిపారు.

## ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకం చేసిన రైతులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాలలో భాగంగా రైతు భరోసా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడంతో భోగంపాడు గ్రామంలో రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ ఎక్కెటి సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతులందరూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజులలో అండగా ఉండాలని కోరారు. ప్రజాలంతా కూడా ముక్త కంఠంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు7 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీన

**మేడిపల్లి, ప్రభాతవార్త:**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల రోడ్ల మరమ్మతులకు(టీలిళి గ్రాంట్) 7 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ పంచాయతీ రాజ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.మేడిపల్లి మండలం కొండాపూర్, ఒడ్యాడ్ గ్రామాల మధ్య రోడ్డు, బ్రిడ్జికి 7 కోట్లు, కొండాపూర్ ఒడ్యాడు ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి,పలు రోడ్ల మరమ్మతులకై రూ. 7 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఇందుకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు..

# గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

### బిజెపికి పాట పాడిన వాళ్లకే పద్మ అవార్డులు ఇస్తారా..?

### కార్పొరేటర్ వా కేంద్ర మంత్రివా..?

### కాంగ్రెస్ నాయకుడువెలిచాల రాజేందర్ రావు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

ప్రజా యుద్ధనౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ ను ఆ పార్టీ అధిష్టానం కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు. గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇయ్యమని చెప్పడానికి బండి సంజయ్ ఎవరని ప్రశ్నించారు. గద్దరు గురించి మాట్లాడే కనీస అర్హత ఆయనకు లేదన్నారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడాడు... భిన్నమైన జాతులు, భిన్నమైన అభిప్రాయాలు, భిన్న మతాలు, భిన్న కులాలు, భిన్న భాషలు, భిన్న సంస్కృతులు కలది భరతమాత అని మర్చిపోయవా బండి సంజయ్ అని రాజేందర్ రావు ప్రశ్నించారు. పిచ్చి ప్రేలాపనలు చేస్తే బండి సంజయ్ పిచ్చాసుపత్రికి పోవాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు. రోజు రోజుకు ఏమి చేస్తున్నాడో ఆయన ఏమి మాట్లాడుతున్నారో ప్రజలకే అర్థం కావడం లేదన్నారు. గద్దర్ చనిపోయినప్పుడు ఆయన పోరాటాన్ని పొగుడుతూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రధాని నరేంద్ర మోడీ రాసిన లేఖ విషయాన్ని బండి సంజయ్ మర్చిపోయారా అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రతి ఒక్కరిని కదిలించిన వ్యక్తి గద్దర్ అని, తెలంగాణ ఉద్యమంలో సంజయ్ పాత్ర ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రిగా చేస్తున్న వ్యాఖ్యలు దురుద్దేశంతోనే చేస్తున్నట్లు అర్థమవుతుందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసే విధంగా రోజుకు ఒక అంశంపై రెచ్చగొట్టడం దారుణమని, వాటి ద్వారా ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. బిజెపికి పాట పాడిన వారికి ఆ పార్టీకి జై కొట్టిన వారికే పద్మ అవార్డులు ఇస్తారా అని బండి సంజయ్ ని రాజేందర్ రావు ప్రశ్నించారు. మరి నక్సల్స్ భావజాలం నుంచి వచ్చిన ఈటల రాజేందర్‌ను బీజేపీలో ఎందుకు చేర్చుకున్నారని నిలదీశారు. సంజయ్‌కార్పొరేటర్ రా, కేంద్ర మంత్రా అని ప్రజలే ముక్కున వేలేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బిజెపి భావాజాలం ఉన్న వారికే పద్మ అవార్డులు ఇస్తామన్నట్లు ఆయన కామెంట్లు ఉన్నాయని విమర్శించారు. నాడు పరేడ్ గ్రౌండ్ లో మోడీ మీటింగ్ కు గద్దర్ వచ్చిన విషయం బండి సంజయ్ కుమార్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. గద్దర్ పై సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా ఇవ్వాల్సిన పద్మశ్రీ అవార్డులపై సంజయ్ వ్యాఖ్యలు చేసి మోడీ ప్రభుత్వాన్ని దిగజార్చారని ఆరోపించారు. గద్దర్ పై సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గద్దర్ ని అవమానించినట్లు మాట్లాడిన బండి సంజయ్ గద్దర్ కుటుంబనికి క్షమాపణ చెప్పాలని వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్,ప్రభాతవార్త:*

ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటుచేసిన సోషల్ సైన్స్ ప్రదర్శనశాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన "ఫెరియో ఫెస్టా" కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో 2700 మంది విద్యార్థినిలు అభ్యసించడం గొప్ప విషయమన్నారు.వారంత విజయం సాధించి వివిధ రంగాల్లో స్థిరపడాలని, తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆర్థికంగా బాగుంటేనే మంచి చదువు చదవగలమని భావనను విడనాడాలన్నారు. ప్రభుత్వ రంగంలో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులో ఉందన్నారు. జిల్లా యంత్రాంగం తరపున కళాశాలకు సహకారం అందిస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులు ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణాన్ని సందర్శించేలా చూడాలని బాలికల అభివృద్ధి అధికారి కృపారాణిని ఆదేశించారు. అనంతరం కళాశాలలో డిపార్ట్మెంట్ వారీగా ఏర్పాటు చేసిన తరగతి గదులను, ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఎన్. సి.సి విద్యార్థులు కలెక్టర్ కు గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రవుల్ దేశాయ్, ప్రిన్సిపాల్ టీ.భాగ్యలక్ష్మి, ఎన్సిసి డాక్టర్ లెఫ్టినెంట్ ఆయేషా షేక్, అధ్యాపకులు, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..

*మానకొండూర్ : ప్రభాతవార్త:*

మండల పరిధిలోని దేవంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు చెక్కులను మంజూరు చేసింది. మంగళవారం జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వరహాల చారి, గ్రామ శాఖ అధ్యక్షుడు టేకుమల్ల అంజయ్య, కాంగ్రెస్ నేతలు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి మంజూరైన చెక్కులను అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కు కృషి చేసిన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.



## అల్ఫోర్స్ విద్యార్థులకు జాతీయస్థాయి ర్యాంకులు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి వివిధ విషయాల పట్ల ముఖ్యంగా గణితం, సైన్స్ లోని విషయాలను చాలా సమగ్రంగా తెలియపరచి వాటిలో సృజనాత్మకతను పెంపొందించడానికి చిత్రలేఖనాన్ని ఉపయోగించుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో విద్యార్థులు చింతన ప్రకాశన్ వివిధ ఒలంపియాడ్లలో జాతీయస్థాయి ర్యాంకులను సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు గణితం,సైన్స్ లోని విషయాలను చాలా విశ్లేషణాత్మకంగా బోధించడమే కాకుండా వాటిలోని విషయాలను చాలా ప్రయోగాత్మకంగా విన్నూత్నంగా తెలపాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. గుర్తు చేస్తూ ప్రతి విద్యార్థి కూడా పుస్తకాలలోని విషయాలను చాలా గొప్పగా స్ఫూర్తిదాయకంగా నేర్చుకొని పట్టుసాధించడమే కాకుండా వివిధ స్థాయిలో నిర్వహించబడినటువంటి పోటీ పరీక్షలలో సైతం పాల్గొని ఖ్యాతి గడించాలని సూచించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అనుసరించి నటువంటి మార్గాలను పాటించి వాటిలో విజయాలను చాలా గొప్పగా సాధించి మంచి పేరు సంపాదించుకోవాలని సూచిస్తూ ఇటీవల కాలంలో కర్ణాటకకు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన చింతన ప్రకాశన్ వారు నిర్వహించినటువంటి మ్యాథ్, సైన్స్ , చిత్రలేఖనం ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులను పాల్గొని జాతీయ స్థాయి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించి అద్భుతమైన ప్రతిభను కనబరచడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రశంసనీయమైన ర్యాంకులు సాధించి పాఠశాల కీర్తిని చాటారని ప్రశంసిస్తూ రానున్నటువంటి రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలు నమోదు చేసి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తేవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యయం..

### సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి చిత్రపటాలకు పాలాభిషేకం..

### మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి...

*మానకొండూర్, ప్రభాతవార్త :*

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మానకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి అన్నారు. మంగళవారం మండలంలోని ముంజంపల్లి గ్రామంలో రైతుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు రవీంద్ర చారి పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేస్తుందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు కూలీలకు రైతు భరోసా కల్పించి కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేస్తున్న అభివృద్ధి, ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నేతలు విమర్శించడం సరైంది కాదని హెచ్చరించారు. ముంజంపల్లి గ్రామంలో 927 వందల ఎకరాలు సాగు చేయగా, 584 మంది రైతులకు 52 లక్షల 661 రూపాయి వారి అకౌంట్ ఖాతాలో ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలను అందించడమే లక్ష్యమన్నారు. మండలంలో ముంజంపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా చేసి ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి చేతుల మీదుగా ప్రభుత్వ నాలుగు పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు పత్రాలను అందజేయడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని రవీంద్ర చారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏగోలపు శ్రీనివాస్ గౌడ్, పాశం కనుకయ్య, గాదర్ల శ్రీనివాస్ రెడ్డి, రామంచ మల్లారెడ్డి, కాటం శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన డిఇఓ జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు

*చిగురుమామిడి, ప్రభాతవా*

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటికి అనుగుణంగా భవిష్యత్తులో రాణించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవారం రోజున జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పది రోజులపాటు నిర్వహిస్తున్న "వాయిస్ ఫర్ గర్ల్స్" కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు భాషా నైపుణ్యంతో పాటు భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు.లక్ష్యాలకు అనుగుణంగా కష్టపడి చదవాలని చెప్పారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. 100శాతం విద్యార్థుల హాజరు ఉండాలని, ఆ విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పావని , ప్రత్యేక అధికారి సుజాత, సి ఆర్ టి లు, సిఆర్పి బెజ్జంకి ఆ ం జ నే య ు లు ు పాల్గొన్నారు.



# కొలువుదీరిన వ్యవసాయ మార్కెట్ కొత్త పాలకవర్గం..

### ఎట్టకేలకు మోక్షం.. ప్రణవ్ మార్క్ కమిటీలు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

నాటి పాత సర్కార్ పట్టింపులేనితనం వల్ల రిజర్వేషన్ల ప్రకారం దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళకు రిజర్వ్ కాగా, పాలకవర్గాన్ని నియమించకుండా రెండు సంవత్సరాల పాటు తాత్సారం చేసారు. తిరిగి కొత్త సర్కారు వచ్చిన తర్వాత సంవత్సర కాలానికి మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకానికి దృష్టి సారించగా, హుజురాబాద్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలు నాడే కొలువుతీరాయి. సౌత్ ఇండియాలోనే అతిపెద్ద కాటన్ మోడల్ మార్కెట్‌గా పేరు గాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ నియామకంలో శతకోటి ఉపాయాలకు అనంతకోటి దరిద్రం వెంబడించినట్లుగా నిన్న మొన్నటి వరకు కోర్టు కేసులతో సతమతమైన పాలకవర్గం అన్ని క్లియరెన్స్ కావడంతో, ఎట్టకేలకు మంగళవారం జమ్మికుంట కొత్త పాలకవర్గం కొలువుదీరింది. ఈ కార్యక్రమానికి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి డి ప్రకాష్, మార్కెట్ గ్రేడ్ 1 కార్యదర్శి మల్లేశంలు హాజరై మార్కెట్ ఛైర్మన్‌గా పుల్లూరి స్వప్న సదానందం, వైస్ ఛైర్మన్‌గా ఎర్రంరెడ్డి సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లుగా కామిడి శ్రీపతిరెడ్డి, నల్లగోని సతీష్, మాదాసి సునీల్, నాయినేని రాజేశ్వర్‌రావు, తాళ్లపెల్లి శ్రీనివాస్, యగ్గటి సదానందం, మనుపాటి సురేష్, గడ్డం దీక్షిత్, ఉప్పుల శ్రీనివాస్‌రెడ్డి, యండి రషీద్ పాషా, కందుల తిరుపతి, దొడ్డె శ్యాంకుమార్, కటంగురి శ్రీకాంత్ రెడ్డిలచే ప్రమాణ స్వీకారం చేయించగా, మార్కెట్ ఛైర్పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ బాధ్యతలు స్వీకరించిన ఛైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ ఛైర్మన్ సతీష్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఛైర్పర్సన్ స్వప్న మాట్లాడుతూ రైతులకు, ప్రభుత్వానికి, హమాలీ కార్మికులకు వారధిగా, సారధిగా ఉంటూ రైతుల సమస్యనే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్తామని మార్కెటింగ్ వ్యవస్థ రైతాంగానికి మరింత నమ్మకాన్ని కల్గించేలా పాలకవర్గం కష్టించి పనిచేస్తామని ఛైర్పర్సన్ స్వప్న అన్నారు. తమకు బాధ్యతలు అప్పగించిన జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మానకొండూర్ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారయణ, నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌కు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి, ఎస్టి అట్రాసిటి కార్పోరేషన్ ఇంచార్జి తిప్పారపు సంపత్, జిల్లా మాజీ రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షులు బచ్చు భాస్కర్, కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి, మార్కెట్ గ్రేడ్ 2 కార్యదర్శి రాజ, మార్కెట్ కమిటీ సీనియర్ నాయకులు, హమాలీ సంఘం నాయకులు, అడ్తిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, నాయకులు పూదరి శివ పలువురు పాల్గొన్నారు.







# రైతు భరోసా కు కొత్త రైతుల వివరాలు ఇవ్వాలి

-- ఏడిఏ సునీత

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ప్రభుత్వం రైతులకు అందించే పెట్టుబడి సహాయం" రైతు భరోసా "" పొందుటకు ఇటీవల భూమి పట్టా చేసుకున్న అర్హులైన రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని హుజురాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు గూండా సునీత తెలిపారు. 2025 జనవరి ఒకటవ తేదీ కంటే ముందు పట్టా పాస్ పుస్తకం పొందిన రైతులు దీనికి అర్హులని ఆమె అన్నారు. ఆ రైతులు వారి వారి గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారికి బ్యాంక్ ఖాతా వివరాలు ఇవ్వాలని కోరారు. అర్హులైన రైతులు ఈనెల 30 లోగా నమోదు చేసుకోవాలని కోరారు.



# తాజా, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ను ఘనంగా సన్మానించిన స్థానిక ప్రజలు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకు స్పందించి సకాలంలో పరిష్కరించి పట్టణ అభివృద్ధికి తోడ్పడి, ప్రజల మనసులో జమ్మికుంట మున్సిపాలిటీ ఛైర్మన్ గా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న తక్కళ్ళపెల్లి రాజేశ్వరరావు ను మంగళవారం తన నివాసంలో ప్రజలు, సన్నిహితులు, అభిమానులు, పలు వార్డుల పెద్దమనుషులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ఛైర్మన్ గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారని పట్టణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూపతి సంతోష్, నర్సన్న, రాజగోపాల్, సతీష్, చందు, రమేష్, ఋషి, సాగర్, సంపత్, గంగన్న, అశోక్, కిరణ్, చారి, రమేష్, జగదీశ్వర్, రామ్మూర్తి, రామన్న, ఎల్లయ్య, చిరంజీవి, రవి, మహేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టుల వినతి పత్రం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ జర్నలిస్టులు మా ఇండ్ల స్థలాలకై చేపట్టిన నిరసన కార్యక్రమాలు మంగళవారం రెండో రోజు హుజురాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల సమస్యలకు మద్దతుగా వివిధ ప్రజా సంఘాలు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి ర్యాలీగా ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి అంటూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ హుజురాబాద్ జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కట్టుకున్న ఇళ్లను వారికే కేటాయించాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తుందని వారు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి కథనాలు ప్రచురించే జర్నలిస్టులకే సమస్యలు తలెత్తితే సామాన్యుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి ఈఎస్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కలాలతో చెలగాటం మంచిది కాదని గుర్తు చేశారు. జర్నలిస్టులు చేపట్టే నిరసన కార్యక్రమాలకు తమ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని, భవిష్యత్తులో జర్నలిస్టులు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్న వారికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో వేసిన కోర్టు కేసును కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు, రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు విరమించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్ లు కాయిత రాములు, నిమ్మటూరి సాయి కృష్ణ, జిల్లా నాయకులు భరణి, చిలుకమారి సత్యరాజ్, వేల్పుల సునీల్, శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజనల్ కన్వీనర్ ఎండి. మక్సూద్, సీనియర్ జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, మామిడి రవీందర్, పరాంకుశం కిరణ్ కుమార్, అల్లి నరేందర్, మండల యాదగిరి, కామని రవీందర్, గుడూరు కొండల్ రెడ్డి, సురుకంటి తిరుపతి రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, బిసి ఆజాది యూనియన్ అధ్యక్షులు జక్కని సంజయ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సందుపట్ల జనార్దన్, ఎస్సీ ఉప కులాల సంఘం నాయకులు సిరిపాటి వేణు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, తునికి సమ్మయ్య, తునికి వసంత్, వెంకట్ రెడ్డి, బత్తుల మనోజ్, సందెల వెంకన్న, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ ను వ్యతిరేకిస్తున్న గూడూరు గ్రామస్తులు

### -- అధికారులకు వినతి పత్రం సమర్పించిన ప్రజలు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామ శివారులో గల 143 సర్వే నంబర్ భూమిపై సౌర విద్యుత్ ప్లాంట్‌ను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకున్న "గో బ్యాక్ సోలార్" ప్రాజెక్టుకు వ్యతిరేకంగా గూడూరు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. భూమిలేని పేదలకు ప్రభుత్వం హౌసింగ్ ప్లాట్లను అందించాలని, యువతకు ఒక చిన్న గ్రౌండ్ కోసం స్థలాన్ని కేటాయించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తూ, ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ గ్రామ ప్రజలు, అధికారులకు వినతి పత్రం సమర్పించారు. కమలాపూర్ మండలం లోని గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని 143 సర్వేనెంబర్ లో గల భూమిలో సోలార్ ప్రాజెక్ట్ పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్న తరుణంలో గూడూరు గ్రామ పెద్దలు, యూత్ గ్రామ ప్రజలు దాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే గ్రామానికి సంబంధించిన భూమిలో పలు విద్యాసంస్థలు నిర్మించారని, వాటి వలన ఎటువంటి ప్రయోజనం పొందక పోగా భూమిని కోల్పోయి తీవ్ర నష్టం కలిగిందని, ఇళ్ల స్థలాలు లేకుండా ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రజలను ఆదుకోవాలని, ఈ స్థలంలో ఇప్పటికే ఐకెపి సెంటర్ ఉందని, గూడూరు క్లస్టర్ కింద ఉన్న చుట్టుపక్కల గ్రామాల రైతులకు వడ్లు ఆరబోసుకోవడానికి స్థలం సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. గూడూరు లోని యువకులు గ్రౌండ్ లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసు ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తున్న యువకులకు గ్రౌండ్ లేక వ్యాయామాలకు ఇబ్బందిగా ఉందని, దాని కోసం మినీ గ్రౌండ్ కావాలని కోరుకుంటూ ఈ స్థలంలో ఎటువంటి సోలార్ ప్రాజెక్టును నిర్మించకూడదని, గ్రామ కార్యదర్శికి, మండల తహశీల్దార్ కి, పంచాయతీరాజ్ ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పాక కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పాక లక్ష్మి రవీందర్, టిఆర్ఎస్ గ్రామ ప్రెసిడెంట్ సంగని సాంబయ్య, మాజీ వార్డ్ మెంబర్ నరిగే రాజకుమార్, మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి బాబు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడిశెట్టి శేఖర్, వంగ అశోక్, గ్రామ యూత్ సభ్యులు కుమ్మరి ప్రకాష్, పునం శివ, అఖిల్, రామకృష్ణ, శివ, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిని విస్మరిస్తున్న ఎన్టీపీసీ

**-అభివృద్ధికి ఎన్టీపీసీ నిలవాలి**
**-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిని ఎన్టీపీసీ యాజమాన్యం విస్మరిస్తోందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్ విస్తరణలో భాగంగా ఎన్టీపీసీ జ్యోతినగర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, కాంగ్రెస్ నాయకులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని తన అభిప్రాయాలను తెలిపారు. రామగుండం నియోజక వర్గ అభివృద్ధికి ఎన్టీపీసీ అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల నియామకాల విషయంలో అవినీతి జరుగుతుందని, కలెక్టర్ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయం నుంచి కమిషనరేట్ వరకు అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలని, తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎన్టీపీసీ పిటిఎస్ మెయిన్ గేట్ వరకు నిరుపయోగంగా ఉన్న 8 హైటెన్షన్ టవర్లను తొలగించాలని, కమిషనరేట్, సోలార్ ప్లాంట్ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఒక అధునాత స్టేడియం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం మధ్యలో పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని, ఎన్టీపీసీ ప్రస్తుతం ఉన్న ప్లాంట్లలో, రాబోయే ప్లాంట్లలో స్కిల్డ్, సెమి స్కిల్డ్, అన్ స్కిల్డ్ క్యాటగిరిలలో వంద శాతం స్థానిక నిరుద్యోగ యువతకు మాత్రమే ఉపాధి కల్పించాలని, కాలుష్యం భారీన పడుతున్న మాతంగి కాలనీని తరలించి, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అన్ని వసతులతో కూడిన ఆసుపత్రి ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు, అలవెన్స్‌లు పెంచాలని, 360 కోట్ల రూపాయలు ప్రభావిత డివిజన్ల, గ్రామాలలో మౌళిక వసతుల అభివృద్ధి కొరకు కేటాయించి, అభివృద్ధి చేయాలని, సిఎస్ఆర్ నిధులు కేవలం రామగుండం నియోజక వర్గంలో మాత్రమే ఖర్చు చేయాలని, రామగుండం చెరువు పునరుద్ధరణ చేపట్టాలని, ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ నుంచి మార్కెట్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో 100 షాపుల నిర్మాణం చేపట్టాలని తన అభిప్రాయాలు, డిమాండ్లను వినిపించారు.



# అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ**

గోదావరిఖని,ప్రభాతవార్త:



ఉపరితల మురుగు నీటి కాలువలను శుభ్రం చేయడానికై వాహనాలు వెళ్ళడానికి ఆటంకగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామ గుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లలో పలు సమస్యలను మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ముప్పది రెండవ డివిజన్ ఎల్ బి నగర్ లో ఇండ్ల మధ్య ఉన్న పెద్ద కాలువలో పూడిక తొలగించడానికి వాహనం వెళ్లడానికి ఇబ్బందవుతున్న దృష్ట్యా అడ్డుగా ఉన్న గోడ లను తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. పెద్ద పెద్ద కాలువల్లో యంత్రాలతోనే శుభ్రం చేయించాలని అన్నారు. ఇరవై మూడవ డివిజన్ లోని అంబేద్కర్ కాలనీలో గుంతలోని మురుగు నీటిని సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనం సహాయంతో వెంటనే తొలగించాలని ఆదేశించారు. సమస్య శాశ్వత పరిష్కారం కొరకు తగు చర్య తీసుకోవాలని ఆదేశించారు. ఇరవై రెండవ డివిజన్ లో నల్లా పైపులలో ఏర్పడిన లీకేజీ ని పరిశీలించి వెంటనే మరమ్మత్తు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాయల్లిగు, ఇ ఇ రామన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , పారిశుద్ధ్య పర్యవేక్షకులు యూసుఫ్ , రాజబాబు , సంపత్ , సోమేష్ తదితరులు ఉన్నారు.

# కస్తూర్బా విద్యార్థినీలకు అవగాహన

కొనరావుపేట, ప్రభాతవార్త.





కొనరావుపేట మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో సఖీ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నెంబర్ 181, 1098, గృహ హింస, వరకట్నం వేధింపులు, అత్యాచారాలు, పని చేసే చోట లైంగిక వేధింపులు, స్త్రీల, బాలికల అక్రమ రవాణా, ఫోక్సో చట్టం, గృహ హింస చట్టాలపై అవగాహన కల్పించారు. చదువు, దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రభుత్వాలు వారికి కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సఖీ కౌన్సెలర్ అంజలి, సిబ్బంది సరిత, కళాశాల ఎస్ఓ ఇందిరా, ఉపాధ్యాయురాలు, విద్యార్థినీలున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే విజ్జన్న పరామర్శ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన సీనియర్ జిల్లా బిజెపి నాయకుడు నాగుల మల్యాల తిరుపతి శ్రీనివాసుల తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, సంతోష్ రావు, బిజెపి నాయకులు కడారి అశోక్ రావు ,సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా కూల్ పుణ్యాహవచనం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో హజ్రత్ తాజోద్దీన్ బాబా జన్మదిన వేడుకలు రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్ కాకతీయనగర్‌లోని హజ్రత్ తాజుద్దీన్ బాబా దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా చేపట్టారు. బాబా జన్మదినం ముగింపు సందర్భంగా మంగళవారం దర్బార్‌లో కూల్ పుణ్యాహవచనాను ఘనంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా భక్తులు పాల్గొన్నారు. బాబాను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భజనల్లో పాల్గొన్నారు. తదనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పెద్దపల్లి వార్త

## పదవి విరమణ పొందిన కౌన్సిలర్లకు సన్మానం

**-ప్రజలకు సేవ చేస్తే రాజకీయాల్లో గుర్తింపు**
**-గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఇటీవల పదవీ విరమణ పొందిన కౌన్సిలర్లకు, కో ఆప్షన్ సభ్యులకు పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత సోమవారం తన నివాసంలో తేనీటి విందును అందించి, పలువురు కౌన్సిలర్లకు, కో ఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేస్తే రాజకీయాలలో మంచి గుర్తింపు వస్తుందని తద్వారా ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు. ఐదేళ్ల పదవిలో ఉండి తమ తమ వార్డుల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి, ప్రజలకు అందుబాటులో ఉండి వారికి చేసిన సేవలు ,చేసిన అభివృద్ధిని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ మమత, నిషాధా రఫిక్, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, చింతల సునీత రాజు, తిరుపతి, ఖలీమ్ ఫాతిమా, సాజిద్, తదితరులు ఉన్నారు

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఆర్ గౌతమ్ కుమార్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస రమేష్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎలగం మహేందర్,ప్రధానోపాధ్యాయులు అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నవంబర్ 11 2024 రోజున సుల్తానాబాద్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగిన ఎస్ డి ఎఫ్ అండర్ 14 విభాగం ఉమ్మడి జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. ఈనెల 29, 30,31 తేదీలలో మేడ్చల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా నేత్రదాత సంస్మరణ సభ

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో నేత్రదాత కొత్తిరెడ్డి రాజేశ్వరమ్మ సంస్మరణ సభను వారి నివాసంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కుమారుడు రాజిరెడ్డినరూప, కూతుర్లు సరోజన ,విజయ అల్లుళ్ళు. శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి లకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపి, వచ్చిన బంధు మిత్రులకు నేత్ర,అవయవ,శరీర దానాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు ఐరెడ్డి సరోజనకిషన్ రెడ్డి రాపర్తి మల్లేశం మాజీ సర్పంచ్ లు ఆళ్ల రాజిరెడ్డి జక్కుల వెంకటస్వామి సూత్రాల రవి.డాక్టర్ భీష్మాచారి,,క్యాతం మల్లేశం వెంకట్ రెడ్డి పాల్గొన్నారు వీరిని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్.లింగమూర్తి.వాసు సాన రామకృష్ణారెడ్డి అభినందించారు.



## విద్యతోపాటు సామాజిక దృక్పథం అలవర్చుకోవాలి

సదిశ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముచ్చెర్ల గోవర్ధన్



**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సదిశ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్నారై ముచ్చర్ల గోవర్ధన్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ ఎల్ స్వాతి అధ్యక్షతన విద్యార్థులు సామాజిక సేవ దృక్పథం అనే అంశంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ప్రతి విద్యార్థి ప్రణాళికను ఏర్పాటు చేసుకొని చదువుకోవాలని సూచించారు ఎన్ని గంటలు చదివామన్నది ముఖ్యం కాదని ఎంత అర్థమయిందనేది ముఖ్యమని ఆ దిశగా ప్రతి విద్యార్థి ఆలోచించాలని కోరారు ప్రతి విద్యార్థి నిజాన్ని నిర్భయంగా వెలిబుచాలని అన్నారు వస్తే వస్తుందని రాకుంటే రాదు అని ఖచ్చితంగా చెప్పాలని విద్యార్థులకు సూచించారు ప్రతి విద్యార్థి ఉన్నతులుగా ఎదగాలని కాంక్షించారు ఈ కార్యక్రమంలో గురుకుల సిబ్బంది సదిశ డైరెక్టర్లు నవీన్ కుమార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త :




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో ఖేలో క్రీడోత్సవాలు ప్రారంభమయ్యాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి తోట లవన్ కుమార్ గారు విభాగ్ కన్వీనర్ అజయ్ గారు జిల్లా కన్వీనర్ పూసల విష్ణు గారు నగర కార్యదర్శి భీమనతిని వరుణ్ స్పోర్ట్స్ కన్వీనర్ పిట్టల శ్రీనివాస్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఏబీవీపీ ప్రాంత సంఘటన మంత్రి తోట లవన్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతు లను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగానే చొప్పదండి లో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ రాజు నాయకులు అజయ్, వెంకటేష్,కుమార్, చింటూ, సిద్దార్థ , ప్రశాంత్ , నిఖిల్ , సంజయ్,మహేష్ , శ్రీహరి, స్వతివిక్, తదితరులు పాల్గొన్నారు

## కిసాన్ టెక్ లక్కీడ్రా విజేతలకు నగదు బహుమతి

-- రెండు లక్షల భీమా కవరేజ్ అందజేత



**కమలాపూర్, ప్రభాత వార్త:** కిసాన్ టెక్ అనే మొబైల్ అప్లికేషన్ ప్రతి నెల 4 వ మంగళవారం తన నెలవారీ లక్కీ డ్రాను నిర్వహించింది. ఈసారి వంగపల్లి నివాసి కోలిపాక సాంబయ్య మొదటి విజేతగా అవతరించగా, దేశరాజుపల్లి నివాసి ఎల్లబోయిన రాజకోటి రన్నరప్ గా నిలిచారు. విజేతలు ఇద్దరూ నగదు బహుమతులు, ఉచిత ప్రమాద భీమా కవరేజ్ రూ. 2 లక్షలు పొందారు. లక్కీ డ్రా ప్రతి నెల జరుగుతుంది. రైతులు ప్లే స్టోర్ నుండి కిసాన్ టెక్ మొబైల్ అప్లికేషన్ను డౌన్లోడ్ చేయడం ద్వారా పాల్గొనవచ్చు. వారు వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేయవచ్చు, పరికరాలను వారి ఇంటి వద్ద నుండి కొనుగోలు చేయవచ్చు. రూ. 2000 లేదా అంతకంటే ఎక్కువ కొనుగోలు చేసినట్లయితే వారికి ఉచిత ప్రమాద భీమా కవరేజీకి రూ. 2 లక్షలు అందజేయబడును. ఈ కార్యక్రమంలో కిసాన్ టెక్ వ్యవస్థాపకుడు నాగుల ఓం ప్రకాష్, కొలిపాక సాంబయ్య, కార్తీక్, రాకేష్, నందు సారంగపాణి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాన్ని సందర్శించిన ఒరిస్సా సహకార సంఘం అధ్యక్షులు

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సహకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాలకవర్గ సభ్యులు 35 మంది సందర్శించారు. ఎన్ఐఆర్డీతరఫున చొప్పదండి సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వెల్మ



మల్లారెడ్డి సంఘం గత పది సంవత్సరాల నుంచి సాధించిన అభివృద్ధిని వారికి వివరించారు. సొసైటీ పంట రుణాలు మరియు దీర్ఘకాలిక రుణాలలో 100 శాతము వసూలు చేస్తున్నామని తెలిపారు. దీనికి గాను జిల్లా సహకార బ్యాంక్ నుండి 50,000/ ప్రోత్సాహకం కూడా అందుకుంటున్నామని తెలిపారు.సొసైటీ ద్వారా రైతులకు సిబ్బంది ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించమని చెప్పారు.అలాగే సొసైటీ ద్వారా రైతులకు ఎరువులు పురుగు మందులు తక్కువ ధరకే ఇస్తున్నామని, సభ్యులకు 10 శాతము డివిడెండ్ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కల్లెం తిరుపతి రెడ్డి, విజయ్ శంకర్ గారు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త :



ఈనెల 29వ తేదీ నుండి మెదక్ జిల్లా తూప్రాన్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థులు గుండా రామ్ చరణ్ (9 వ తరగతి), పిట్టల మమత (ఏడవ తరగతి) ఎంపికైనారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. నవంబర్7 నా2024 వ తేదీన సుల్తానాబాద్ లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలో పాల్గొనే విద్యార్థులను , వీరి కి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఈ విద్యార్థిని అభినందించారు.

## ప్రతి పల్లెలో బిసి జెండా ఎగురవేస్తాం

-- బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు సంజయ్ కుమార్



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** గ్రామ గ్రామాన సంస్థగత నిర్మాణం చేసి బిసిల ఉద్యమ పోరాటాన్ని బలోపేతం చేస్తామని, ప్రతి పల్లెలో బిసి జెండాను ఎగురవేస్తామని బిసి ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం బిసి ఆజాది ఫెడరేషన్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు గా కనగర్తి గ్రామానికి చెందిన మరబోయిన అంజి యాదవ్ ను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బిసిలను సంఘటితం చేస్తూ సంస్థాగతంగా నిర్మాణం చేస్తామని, సంస్థాగత నిర్మాణంతో బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలకమారి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, జమ్మికుంట మండల అధ్యక్షులు వేల్పుల చందు యాదవ్, మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు అన్నబోయిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన

మల్యాల, ప్రభాతవార్త

రాబోయే పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను మల్యాల మండలం ప్రభుత్వ ప్రైవేటు పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ, విద్యార్థులు ఇష్టపడి చదివి పట్టుదలతో ఉత్తీర్ణత పొందడానికి ఆయా సబ్జెక్టులపై పట్టు సాధించాలన్నారు, ఈ సందర్భంగా సైకాలజీ నిపుణులతో పాటు ఆయా సబ్జెక్టుల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బండి వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు

మల్యాల, ప్రభాతవార్త



ఇందిరాగాంధీ తో పాటు తెలంగాణ పాటల గొంతుక గద్దర్ పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ, మంగళవారం మల్యాల కాంగ్రెస్ శ్రేణులు మండిపడ్డారు, ఈ మేరకు బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర సహాయ మంత్రి సంజయ్ దిష్టిబొమ్మ ను వారు దగ్ధం చేశారు, కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, ఏఎంసీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి దారం ఆది రెడ్డి , నాయకులు మ్యా క లక్ష్మణ్ ,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటకం వినయ్, నక్క అనిల్, కిషన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీను, హరినాథ్, శ్రీ కోటి శ్రీకాంత్, కోలరాజేశం, కొండయ్య, రమణారెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు,

## క్రీడాకారులకు సన్మానం

గంగాధర. ప్రభాత వార్త



గంగాధర మండలం మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొన్న గంగాధర ద్వితీయ స్థానంలో నిలిచింది.గంగాధర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని మధురానగర్ లో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిపిన గంగాధర జట్టును శాలువాలతో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉత్తమంగా రాణించాలని క్రీడాకారులకు సంఘం సభ్యులు సూచించారు. కార్యక్రమంలో చొప్పదండి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మడ్డపల్లి శ్రీనివాస్, సంఘం సభ్యులు సత్తు కనకయ్య, వైద భూపతి, వేముల భాస్కర్, వేముల అంజి, తూము నారాయణ, పేరుక శంకర్, తూము మల్లారెడ్డి, పెంచాల చందు,తూము తిరుపతి,పెరుక.గవాస్కర్, తూము.రాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ చొరవతో క్షేమంగా స్వదేశానికి గల్ఫ్ బాధితుడు

కొనరావుపేట, ప్రభాతవార్త.



గల్ఫ్ బాధితునికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేయూతనిందించారు. గల్ఫ్‌లో నానా ఇబ్బందులకు గురవుతున్న గల్ఫ్ బాధితుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో క్షేమంగా స్వదేశానికి వచ్చారు. కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన మెరుగు అంజి గత సంవత్సరం క్రితం బతుకు దెరువు కొరకు డ్రైవర్ వీసాపై ముంబాయి ఆఫీస్‌లో లక్ష యాభై వేల రూపాయలు ఇచ్చి సౌదీకి వెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత ఐదు నెలల నుంచి జీతం ఇవ్వకుండా పని చేయించుకొని సరైన టైంకు అన్నం పెట్టకుండా పాస్‌పోర్టు లాక్కొని నానా ఇబ్బందులు పెడుతూ డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వకుండా అక్కడి కంపెనీ వారు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనను కాపాడాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను వేడుకుంటూ వీడియో విడుదల చేయగా, విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి అంజిని తిరిగి స్వదేశానికి రప్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇండియన్ ఎంబసీ, సౌదీ అరేబియా దేశానికి లేఖ రాసి అధికారులతో మాట్లాడారు. సౌదీలో ఉన్న ఎన్ఆర్ఐ భైర దేవ్ యాదవ్‌ను అంజి ఆచూకిని తెలుసుకోవాలని తెలుపగా, వెంటనే భైర దేవ్ యాదవ్ అంజి ఆచూకీ కనుక్కొని తన రూంలో ఐదు నెలలు ఉంచుకొని అంజి పాస్ పోర్టు కంపెనీ వారు ఇవ్వకపోవడంతో నూతన పాస్‌పోర్టు, వీసా తయారు చేయించి, టిక్కెట్ కొని ఏర్పాట్లు పూర్తి కావడంతో అంజి ఈ నెల 27న బయలు దేరి 28న హైదరాబాద్‌కు క్షేమంగా చేరుకున్నాడు. కాగా వీడియో చూసి స్పందించి, క్షేమంగా ఇంటికి వచ్చేలా ఏర్పాటు చేసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు, ఐదు నెలలు తన రూమ్‌లో ఉంచుకొని కంటికి రెప్పలా కాపాడిన భైర దేవ్ యాదవ్‌కు అంజి కుటుంబ సభ్యులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ముస్తాబైన మామిడిపల్లి సీతారాముల వారి ఆలయం

- జాతరకు లక్ష మంది భక్తులు తరలి వచ్చే అవకాశం
- అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు

కొనరావుపేట, ప్రభాతవార్త.

మాఘ అమావాస్య జాతరకు కొనరావుపేట మండలంలోని మామిడిపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం ముస్తాబవుతుంది. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన కొనరావుపేట మండలంలోని మామిడిపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో మాఘ అమావాస్య జాతర ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. మంగళవారం రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జాతర మహోత్సవానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు నిజామాబాద్ జిల్లా నుంచి కూడా భక్తులు వస్తుండటంతో భద్రతపరమైన ఏర్పాట్లు కూడా పోలీసు శాఖ పటిష్టంగా చేపట్టింది. అయితే ఈ సారి జరిగే జాతరకు ఉమ్మడి జిల్లా నుంచి సుమారు లక్ష మంది భక్తులు తరలివచ్చే అవకాశాలున్నట్లు అంచనాలు వేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు



చేసుకోకుండా వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రశాంత వాతావరణంలో కటుంబ సభ్యులతో జాతర విజయవంతానికి సహకరించాలని ఆలయ పాలకవర్గంతోపాటు పోలీసు అధికారులు కోరుతున్నారు.

## ఉమ్మడి మాజీ ఉప ముఖ్యమంత్రి కె ఈ కృష్ణమూర్తిని కలిసిన మాజీ మంత్రివర్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ లోని బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనిలో ఉమ్మడి మాజీ ఉప ముఖ్యమంత్రి కె ఈ కృష్ణమూర్తి ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వారితో పాటు మాజీ మంత్రులు జి.రాజేశం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసినారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

క్యాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని గంగారం గ్రామానికి చెందిన వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ భైరి ప్రభాకర్ తండ్రి భైరి రాజవీరు అనారోగ్యంతో ఇటీవల మరణించారు మృతుని కుటుంబాన్ని మండల మాజీ అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ మంగళవారం పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో అయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజానవేన సదయ్య, నాయకులు ఎండీ మునీర్, అరెల్లి రమేష్, రామచంద్రం, మేడి అశోక్ గౌడ్, నేదురు రమేష్ (బద్రి) ఎండీ రహీం ఖాన్ ముస్కు మధుకర్, కూస సతీష్, అంబాల రాజేందర్, మేడి శ్రీనివాస్ గౌడ్ పైడిపెల్లి రవి,గుడ్ల శ్రీనివాస్, విట్టం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా అడ్వయిజరీ కమిటి పీసీ , పిఎన్డిటి యాక్ట్ 1994) సమావేశం డాక్టర్. కే. ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అధ్యక్షతన జిల్లా వైద్యాధికారి కార్యాలయం నందు సాయంత్రం నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ నూతన సలహా సంఘం తేది: 25.01.2025 న ( జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోపరియట్ అథారిటీ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ జగిత్యాల ఆమోదంతో ఏర్పాటు చేయ బడినది. మంగళవారం మొదటి స్థాయి సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం అమలవుతున్న నియమ నిబంధనలను కమిటీ తో చర్చించారు. ప్రతినెల ఫార్మ్ అఫ్ ఆన్లైన్ పోర్టల్ లో పొందు పరుచడం. 5వ తారీఖు లోపల జిల్లా కార్యాలయంలో సమర్పించవలెనని సూచించారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ గర్భవతిగా నమోదు అయినప్పటి నుండే ఆశా కార్యకర్తలు ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ చేయవలెనని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 78 స్కానింగ్ సెంటర్స్ అనుమతి పొంది ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి డాక్టర్ ఎం శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్ సి హెచ్ ఐ డాక్టర్ ఏ శ్రీనివాస్ గైనకాలజిస్ట్ డాక్టర్ విశ్వభారతి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిడి రామకృష్ణారావు స్వచ్ఛంద సంస్థ సభ్యులు మంచాల కృష్ణ భూపతి కరుణ తౌడు రామచంద్రం హెల్త్ ఎడ్యుకేటర్స్ కటు కం భూమేశ్వర్, తరాల శంకర్ ఆరోగ్య విస్తీర్ణ అధికారి ఎనుగంటి రాజేశం ఆరోగ్య పర్యవేక్షకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బద్ది పోచమ్మకు బోనమెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని, బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## కొనరావుపేట వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా డాక్టర్ పి.సాహితి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా డాక్టర్ పి.సాహితి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆమె బాధ్యతలను స్వీకరించారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి.సాహితిని వేములవాడ దేవాదాయ గోశాల వెటర్నరీ అసిస్టెంట్ దండు వంశీ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా నేత్రదాత సంస్మరణ సభ

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో నేత్రదాత కొత్తిరెడ్డి రాజేశ్వరమ్మ సంస్మరణ సభను వారి నివాసంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కుమారుడు రాజిరెడ్డిసరూప, కూతుర్లు సరోజన ,విజయ అల్లుళ్లు, శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి లకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపి, వచ్చిన బంధు మిత్రులకు నేత్ర,అవయవ,శరీర దానాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు ఐరెడ్డి సరోజనకిషన్ రెడ్డి రాపర్తి మల్లేశం మాజీ సర్పంచ్ లు ఆళ్ల రాజిరెడ్డి జక్కుల వెంకటస్వామి సూత్రాల రవి.డాక్టర్ భీష్మాచారి,,క్యాతం మల్లేశం వెంకట్ రెడ్డి పాల్గొన్నారు వీరిని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్.లింగమూర్తి.వాసు సాన రామకృష్ణారెడ్డి అభినందించారు.

# సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటుకు స్థలాల పరిశీలన

### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని

ప్రభాతవార్త:

సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని తెలిపారు. మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మంథని మండలంలోని ఎక్లాస్పూర్, సిరిపురం, గుంజపడుగు గ్రామాలలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు అనువైన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తన్ మహాభియాన్ స్కీమ్ లో మహిళల ఆర్థిక స్థితి పెంపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రతి జిల్లాకు 2 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మహిళా సంఘాల ద్వారా డిఆర్డిఏ, టిజిరెడ్‌కో టిజి ట్రాన్స్కో భాగస్వామ్యం తో



ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ, రెవెన్యూ , రెడ్ కో, ట్రాన్స్ కో డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# కోళ్ల వ్యర్థ పదార్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేస్తే కఠిన చర్యలు

రామగిరి ప్రభాతవార్త :



చికెన్ సెంటర్‌లోని కోళ్ల వ్యర్థ పదార్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేస్తే కఠిన చర్యలు తప్పవని కమాన్పూర్ ఎంపీఓ కాటం భాస్కర్ చికెన్ సెంటర్ యజమానులను హెచ్చరించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో చికెన్ సెంటర్ యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. వాటి యొక్క వ్యర్థ పదార్థాలు అవశేషాలను షాప్ ముందు గాని బహిరంగ ప్రదేశాల్లో గాని వెయ్యరాదని తెలిపారు. షాపుల ముందు పడేస్తే కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, వాహనదారులను పడగొడుతున్నాయని పేర్కొన్నారు. ఆయా వ్యర్థ పదార్థాలను పడేయడం కోసం గ్రామపంచాయతీ ట్రాక్టర్లో ఒక బుట్ట ఏర్పాటు చేయడం జరిగిందని, దానిలోనే వేయాలని తెలిపారు. అలా కాకుండా పంచాయతీ పరిధిలో రోడ్ల పైన పడవేస్తే భారీ జారిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు. దీనిపై ముందస్తు నోటీసులు ఇవ్వడం జరిగిందని భాస్కర్ తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్, చికెన్ సెంటర్ యజమానులు జాకీర్, బషీర్, తిరుపతి ,షౌకత్ ఖాన్,అమీర్ ఖాన్, ఆశ ,చికెన్ సెంటర్ యజమానులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలకు గడియారాలు బహూకరణ

రామగిరి ప్రభాతవార్త:



మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు మంగళవారం రోజున బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యం లో 10 గోడ గడియాయారాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్తూర్బా గాంధీ పాఠశాల సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మంత్రి శ్రీధర్ బాబు చే ప్రారంభించబడిందని గుర్తు చేశారు.కాబట్టి కస్తూర్బా గాంధీ పాఠశాల ను అభివృద్ధి పరచడానికి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందు ఉంటారని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గోడ గడియారాలు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మచ్చుపేటను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయడం హర్షణీయం

### - మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమ లులో భాగంగా నాలుగు గ్యారెం టీలను అమలు చేసేందుకు మంథని నియోజక వర్గం ముత్తారం మండ లంలోని మచ్చుపేట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ ఎంపిక చేయడం పట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ హర్షం ప్రకటించారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద మచ్చుపేట గ్రామాన్ని ఎంపిక చేసినందుకు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మంథని నియోజక వర్గ అభివృద్ధికి మంత్రి శ్రీధర్‌బాబు అహర్నిషలు కృషి చేస్తున్నారని, పైలెట్ ప్రాజెక్ట్ కింద మచ్చుపేటను ఎంపిక చేయడం వల్ల గ్రామ ప్రజలకు ప్రభుత్వ నాలుగు గ్యారెం

## పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ సెక్రటరీ బద్రు నాయక్‌పై అదే గ్రామానికి చెందిన బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోసం 857 రూపాయలు బ్యాంక్ చలాన్ కట్టిన రశీదును పంచాయతీ సెక్రటరీ తన వద్ద నుంచి తీసుకొని సంబంధింత సమాచారం ఇవ్వకుండానే రిసీవుడ్ ఫైల్స్‌పై సంతకాలు చేయించుకున్నాడని, సమాచారం ఇవ్వాలని కోరినప్పటికీ ఇవ్వకుండా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడుతానంటూ బెదిరింపులకు గురి చేస్తున్నాడని, సమాచారం ఇవ్వకుండా, బెదిరింపులకు గురి చేస్తున్న పంచాయతీ సెక్రటరీపై శాఖపరంగా, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

## ఎరువుల దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని వినతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో నియమ, నిబంధనలు పాటించని ఎరువుల దుకాణాదారులపై చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి అనూష, ఎఇఓ మనీషాకు తెలంగాణ రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగిలి కిరణ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిగురు విద్యా సాగర్ రావులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఎరువుల దుకాణాలకు సంబంధించి రెన్యూవల్ చేసుకోని వారిపై చర్యలు చేపట్టాలని, రైతు ఎరువులు కొనుగోలు చేసే ప్రతి కొనుగోలుపై రశీదు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ధరలు పట్టికలు, నిలువ ఉన్న స్టాక్ వివరాలు ప్రదర్శించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు. కొన్ని షాపుల్లో కాలం చెల్లిన ఎరువులతోపాటు షాపు యాజమానులకు అనుమతులు లేని ఫెస్టిసైడ్స్ కంపెనీల మందులు కొనుగోలు చేసి రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మంథని వార్త

## ఇందిరమ్మ భరోసా లబ్దిదారులకు న్యాయం చేయండి

### -వినతిపత్రం అందించిన మాజీ సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులకు న్యాయం చేయాలనీ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఎంపీడీఓ బద్రి శైలాజరాణి కి మంగళవారం వినతిపత్రం అందచేశారు. రత్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో 133 మంది లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఈ నెల 21వ తేదీన ముసాయిదా జాబితాలో 10 మంది పేర్లు ఉన్నాయని,తిరిగి గ్రామసభ ఈ నెల 25వ తేదీన జరుగగా అందులో పేర్లు తొలగించారని ఆమె తెలిపారు. భూమి ఉందని తొలగించినట్లు తెలిసిందని తెలిపారు.లబ్దిదారులకు భూమి ఇప్పించండి లేదా లబ్దిదారులను అర్హులుగా గుర్తించాలని మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఎంపీడీఓ బద్రి శైలాజరాణిను కోరారు. ప్రస్థుతం కంప్యూటర్ లో సైట్ మూసివేశారని, తిరిగి సైట్ ఓపెన్ కాగానే ఈ పథకం మంజూరు చేస్తామని ఎంపీడీఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్యారెడ్డి, మాజీ ఎంపిటిసి ధర్మల రాజసంపత్, బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి సందవేన కుమార్, మాజీ వార్డ్ మెంబర్ కొవ్వూరు సురేష్, బోగే సతీష్, మన్నాల రాహుల్, కెక్కర్ల మోహన్, కెక్కర్ల రాజేశ్వరి, కేశవేన మల్లేష్, తొగరు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత

రామగిరి ప్రభాతవార్త:



మండలం లోని రత్నాపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు బండారి శివ శ్రీవర్ధన్ జన్మదినం సందర్భంగా కస్తూర్బా పాఠశాలలోని పదవ తరగతికి చెందిన 40 మంది విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ పుట్టినరోజు వచ్చిందంటే ఈ రోజుల్లో యువకులు మందు విందులతో జల్సాలు చేస్తుంటారు కానీ బండారి శివ శ్రీవర్దన్ ఒక మంచి ఆలోచనతో తను బీటెక్ చేస్తున్నాడు కాబట్టి విద్య యొక్క గొప్పతనం తెలుసు కాబట్టి విద్యార్థులకు పరిక్ష ప్యాడులు,పెన్నులు అందజేయడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా శివ శ్రీవర్ధన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, పదవ తరగతి విద్యార్థులకు మార్చిలో జరగబోయే పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎజెండా అంశాలు నమోదు చేయవద్దు

**పనులు చేయకుండా బిల్లుల చెల్లింపు చేయవద్దని మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన 35వ వార్డు కౌన్సిలర్ అనుమండ్ల జయశ్రీ రఘు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల మున్సిపాలిటి పాలక వర్గం పూర్తవతుందన్న సందర్భంలో అత్యవసర సమావేశం తేది .2401 2025.ఏర్పాటు అత్యవసర అంశాలు కాకుండా "25" అంశాలను ఎజెండాలో పొందుపర్చి తీర్మాణం కొరకు పెట్టడం జరిగింది. ఇందులో పొందు పర్చిన అంశాలు.ఒకటవ ఈ అంశంలో లక్షలు గా చూపారు. కాని, జగిత్యాల పట్టణంలో ప్రతి ఒక్కరు ఎవరు చనిపోయిన ఎంత లేని వారైనా కట్టెలతో మాత్రమే దహన సంస్కారం చేసే పద్ధతినే పాటిస్తారు. గతంలో గ్యాస్ తో దహనాన్ని చేసే పద్ధతి పెట్టితే కేవలం ఒక్క శవాన్ని మాత్రమే కాల్చడం జరిగింది. స్మశాన వాటికలలో మెయింటనెన్స్ కూడ లేదు. ప్రజలకు ఆమోద యోగ్యమైన పద్ధతిలోనే మనం చేయాలి. కావున, ఈ అంశాన్ని ఆమోదం తెల్పవద్దు ఇంత పెద్ద మొత్తాన్ని అత్యవసర సమావేశంలో ఆమోదం తెల్పితే సరియైనది కాదు. కేవలం సాధారణ సమావేశంలో తీసుకున్న ట్లయితే చెల్లుతుంది, కావున ఈ అంశం ఆమోదం చేయవద్దని క్రింది స్థాయి ఉద్యోగులకు ఆదేశాలు ఇవ్వగలరు ఈ 9 వ అంశంలో చైర్ పర్సన్, కమీషనర్ కార్లకు ఈ ప్రొక్యూర్మెంటూ ద్వారా వాహనాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కాని, రూలు ప్రకారం "టాక్స్ ప్లేట్ వాడాల్సిన స్థానంలో " ఓన్ ప్లేట్" వాహనాలు సమకూర్చడం దీనితో కౌన్సిల్ ను ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇప్పటికైనా ఈ కాంట్రాక్టు రద్దు పరిచి తిరిగి "ఈ, ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్ పిలిచి "టాక్సీ ప్లేట్ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయగలరు.12, 18 ఈ రెండు అంశాలలో2025 ఈ రెండు అంశాలలో ఒక కంప్యూటర్, రెండు గిశీ లు, రెండు ప్రింటర్లు కొనుగోలు కొరకు 85,000/ రూ., 28,000/ రూ., పెట్టడం జరిగింది. కాని, జగిత్యాల మున్సిపాలిటి 2020 జనవరి "27"న పాలకవర్గం కొలువు దీరి నప్పటి నుండి దాదాపు "10" కంప్యూటర్లు, యుపిఎస్ లు, ప్రింటర్లు కొనుగోలు చేయడం జరిగింది. గతంలో వచ్చిన కమీషనర్ అనిల్ బాబు ఒక ల్యాప్టాప్, ఒక ప్రింటర్ మున్సిపల్ కు అప్పచెపాల్సింది పోయి అతనే తీసుకు వెళ్ళడం జరిగింది. ఈ విధంగానే గతంలో కొత్త కంప్యూటర్ లు వచ్చిన స్థానంలో పాత కంప్యూటర్ లు ఏమవుతున్నాయో అర్థం కావటం లేదు. ఈ విధంగా ప్రజాధనం దుర్వినియోగం అవుతున్న దృష్ట్యా పూర్తి స్థాయి విచారణ జరపాలని ఈ కొత్త కంప్యూటర్లు, యుపిఎస్ లు, ప్రింటర్లు కొనుగోలు చేయవద్దని సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలనీ కోరారు

## ఆపదలో అండగా 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత

**ఎండపల్లి ,ప్రభాతవార్త:**




మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్కావెంజర్ గా పనిచేస్తున్న కనుకుంట్ల నీలమ్మ కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడడం వల్ల వెన్నెముకకు గాయం అయిందని, రెక్కా డితే కానీ డొక్కాడని కుటుంబం అని తెలుసుకొని నీలమ్మ కుటుంబానికి అండగా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, మధ్యాహ్న భోజన కార్మికులందరు వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉందని తెలుసుకొని, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 10000, పది వేల రూపాయల నగదును వైద్య ఖర్చుల నిమిత్తం అందజేయడం జరిగింది, అలాగే నీలమ్మ కుమారుడు త్వరగా కోలుకోవాలని,నీలమ్మ కు భరోసాను ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మకంటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవీందర్ ,మురళి ,రాజేశ్వర రావు, శ్రీధర్ ,అంజయ్య ,కిరణ్ కుమార్ ఉపాధ్యాయినీలు అర్పణ, అంజనాదేవి ,శ్వేత ,సుమలత, కృష్ణవేణి శ్యామల వ్యాయామ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, త్రి కరుణ,శ్రీలత ,పల్లవి ,జూనియర్ సహాయకులు పవన్ ఆఫీసు సబార్డినేట్ రసూల్ బి అలాగే మధ్యాహ్న భోజన కార్మికులు భూమక్క, లత తదితరులు ఉన్నారు,

## రైతులకు పట్టాలు ఇచ్చి కేసులు ఎత్తివేయాలి

**కోనరావుపేట, ప్రభాతవార్త.**

కోనరావుపేట మండలంలోని మరిమడ్ల గ్రామంలో గల కొండ చెరువు సర్వే నెంబర్ 13, 14లో గల 80 ఎకరాలు పోడు చేసుకుంటున్న రైతులకు పట్టాలని ఇవ్వాలని, అదేవిధంగా వారిపై పెట్టి కేసులు ఎత్తివేయాలని సిపిఐ వేములవాడ నియోజక వర్గ ఇన్ఛార్జి కడారి రాములు డిమాండ్ చేశారు. రైతులు సాగు చేసుకుంటున్న 80 ఎకరాల భూమిని మంగళవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగు చేసుకుంటున్న రైతులపై అక్రమ కేసులు పెట్టడం సరైంది కాదని, రైతులపై పెట్టిన కేసులను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకోవాలని, అదేవిధంగా సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల పోశెట్టి, కడకుంట్ల రాయనర్సు, జింక రాజవ్వ, కడకుంట్ల అర్జున్, పోకలకార్ సత్తిబాయ్, పోకలకార్ జ్యోతి లక్ష్మి, జింక రాములు, జింక రాజవ్వ, మార్వాడి లింగవ్వ తదితరులున్నారు.

## అయోడిన్పై అవగాహన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



అయోడిన్ లోపం ద్వారా కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అంగన్ వాడి కేంద్రంలో అయోడిన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యుక్త వయసు మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అయోడిన్ లోపం ద్వారా పిల్లల్లో మందబుద్ధి, శారీరక ఎదుగుదల లోపించి గాయిటర్, థైరాయిడ్ వంటి రుగ్మతలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు వివరించారు. గర్భవతులు, పాలిచ్చే తల్లులు, విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు, రొయ్యలు, మరియు కూరగాయలు, పాలు, పెరుగు, నాణ్యమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఐజిడి ద్వారా వివరించారు. కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ సంగీత లతోపాటు అంగన్ వాడి ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ పిఎస్ మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

**ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:**



ఫిబ్రవరి 07న హైదరాబాద్ లో ఎస్సీ వర్గీకరణ అమలుకై వెయ్యి గొంతుల లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ రాకేష్ కోరారు . పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దాచారం గ్రామంలో మాదిగల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన కు ప్రతి మాదిగ బిడ్డ, మేధావులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, సంకన డప్పు వేసుకొని పెద్ద ఎత్తున తరలి రావడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు తడ్కపెల్లి భూమయ్య , వసుల వెంకటే , మండల ప్రచార కార్యదర్శి కోలపురం మహేష్ మాదిగ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మానసిక వ్యాధులపై అవగాహన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

మానసిక వ్యాధుల నిర్మూలనపై గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలోని డిగ్రీ కళాశాల, కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ప్రముఖ సైకియాట్రిస్ట్ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో కళాశాల మరియు వసతి గృహం లోని బాలికలకు విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. మత్తు పదార్థాల అలవాటు ద్వారా కలిగే అనర్ధాలను వివరించారు. మానసిక ఒత్తిడికి లోనై మత్తు పదార్థాలకు ఏ విధంగా బలపుతున్నారు వాటిని అధిగమించడానికి తీసుకోవలసిన జాగ్రత్తల పై క్లుప్తంగా వివరించారు. మానసిక వ్యాధులు మరియు ప్రథమ చికిత్స పై తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచించారు. ఎవరికైనా మానసిక బాధ, తీవ్ర ఒత్తిడికి గురైతే 144 16 టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కు కాల్ చేసి తమ సమస్యను తెలిపిన పక్షంలో అందుకు పరిష్కారం తెలపనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిహెచ్ రమేష్, డిగ్రీ కళాశాల మరియు కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వసంత ఏఎన్ఎం రాజేశ్వరి లతోపాటు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## సిపిఎస్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

**ధర్మపురి ప్రభాతవార్త:**



ధర్మపురి మండల కేంద్రంలో కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎస్ఈయు జిల్లా కార్యదర్శి బండారి సతీష్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. కంట్రిబ్యూషన్ లేకుండా పెన్షన్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, సిపిఎస్ ను రద్దు చేసే వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మ్యాన పవన్ కుమార్, సాందారికారి రాజేష్, చల్ల కృష్ణ, చుంచుకాల శ్వేతా రాణి ,తదితరులు పాల్గొన్నారు

## ఏజెంట్ ని ఘనంగా సన్మానించిన టీబీజీకేస్ శ్రేణులు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

.జీడికే 11 గ్రూప్ ఏజెంట్ గా పనిచేస్తున్న చిలక శ్రీనివాస్ ఏజెంట్ ని టీబీ జీకేస్ నాయకులు సన్మానించారు.ఈ మేరకు ఆదివారం టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ ఆధ్వర్యంలో 11 ఇంక్లైన్ గని పై ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతూ కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకలో ఆర్జీవన్ ఏరియాలో తన వంతు అహర్నిశలు కృషి చేస్తున్న వీరికి ఉత్తమ అధికారిగా ఎంపిక రావడం చాలా సంతోషమని పేర్కొన్నారు మీరు భవిష్యత్తులో మరెన్నో మరింత ఉన్నత స్థానంలో ఉండి కంపెనీ పురాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో టీబీజీకేస్ జాయింట్ సెక్రటరీ చెల్పూరి సతీష్, కేంద్ర కమిటీ సభ్యులు మొదుంపల్లి రాజేశం బ్రాంచ్ నాయకులు పల్లె సురేందర్, రాస మల్ల సందీప్ రేండ్ల రవి, చందుపట్ల రామకృష్ణ, పూసల నరేష్, సంతోష్, రవికిరణ్ ,కుమార్ మణిరాజ్, వెంకటేష్, శ్యామ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు



# వారంలోగా ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త:





ఎల్.ఆర్.ఎస్ 2020 పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులపై ఇరిగేషన్, పంచాయతీ, రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో అదనపు సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ ఇంజనీర్లు సమన్వయంతో పని చేస్తూ పెండింగ్ దరఖాస్తులన్నీ పూర్తి చేయాలన్నారు. కరీంనగర్ కార్పొరేషన్, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మున్సిపాలిటీ, కొత్తపల్లి మండల పరిధిలోని దరఖాస్తులు పరిష్కరించేందుకు అదనంగా 9 మంది సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. నిబంధన ప్రకారం లేని దరఖాస్తులు తిరస్కరించి, మిగతావన్నీ వెనువెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఎల్ పిఒ శ్రీనివాస్,డిఇఒ,ఎంపీఓలు,ఆర్ఐలు,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచాలి

**-విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందజేయాలి**
**-విద్యార్థుల ఆహారం పట్ల చదువు పట్ల నిర్లక్ష్యం చేయవద్దు**
**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు మంగళవారం రోజున కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ శాఖ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా వసతిగృహాలు రెసిడెన్షియల్ గృహాలలో మరమ్మతుల కోసం కేటాయించిన నిధులను ఏ మేరకు వినియోగంలో తెచ్చినారు శాఖల వారీగా ఇంజనీర్స్ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది పెండింగ్ లో నున్నటువంటి పనులను పూరి స్థాయిలో చేయవలసిందిగా అధికా రులను ఆదేశించడం జరిగింది ఇంకా ఏమైనా మరమ్మతులు ఉన్నచో ఇంకా ఏమైనా మరమ్మతులు ఉన్నచో వాటికి నివేదికలు తయారు త్వరగా ఇవ్వాల్సిందిగా ఆదేశించినైనది అదే విధంగా విద్యార్థుల ఆరోగ్యం పట్ల మెనూ పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవలసినదిగా కోరడమైనది ఇట్టి విష యాలలో నిర్లక్ష్యం జరిగినచో కఠినమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించనైనది ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి లోకల్ బాడీ డీఎస్సీ డీవో కే రాజ కుమార్ డి బి సి డి సునీత బీఎండబ్ల్యూ చిత్రు ఈపి లక్ష్మణరావు సంబంధిత అధికారులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది



# కార్మికులకు ఆమోదయోగ్యమైన వేతన పెంపు ఒప్పందం చేస్తాం

**- రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి చెర్మన్ జనరల్ జనక్ ప్రసాద్**
**-కనీస వేతనాల పెంపుపై తెపాక్షిక సమావేశం**

గోదావరిఖని, ప్రభాతవార్త:

త్వరలోనే అన్ని సంఘాల అభిప్రాయాల మేరకు కార్మికులకు ఆమోదయోగ్యమైన వేతన పెంపు ఒప్పందం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. కనీస వేతనాల పెంపుపై హైదరాబాద్లోని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్ (సిఇఎస్ఎస్)లో ఐఎల్ఓ, రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక సంఘాల నాయకులతో మంగళవారం త్రైపాక్షిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. సమావేశంలో కార్మిక ఉపాధి శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఐఎల్ఓ నుంచి రంజిత్ ప్రకాష్, అనూప్ సత్పతి, లేబర్ కమిషనర్ సెక్రటరీ జాజు, కనీస వేతన సలహా మండలి సభ్యులు నరసింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు ముదిరాజు, ప్రో రవి, ప్రో వాసంతి, ఇతర కార్మిక సంఘాల ప్రతినిధులు, యాజమాన్య ప్రతినిధులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా తెలంగాణలో కనీస వేతనాలు పెరగక రాష్ట్రంలో ఉన్న కోటి అరవై లక్షల మంది కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, దానిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొందరలో కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి బోర్డు, సభ్యుల నియామకం చేశారని తెలిపారు. అంతేకాకుండా మొట్టమొదటి సారి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం



చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఓ) సలహా మేరకు శాస్త్రీయ పరమైన విధానంలో అటు ప్రాథమిక వేతలకు ఆమోదయోగ్యంగా, ఇటు కార్మికుల జీవన ప్రమాణాలు పెంచేలా కృషి చేస్తామని, మొన్నటికి మొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దావోస్ పర్యటనలో భాగంగా లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాబట్టారని, త్వరలోనే కార్మికులకు కనీస వేతన పెంపు ఒప్పందం చేస్తామని అన్నారు.

# నర్సరీని పరిశీలించిన కలెక్టర్ సత్య ప్రసాద్

ఎండపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని గుల్లకోట గ్రామంలోని నర్సరీని, మొక్కల పెంపకం వంటి పలు అంశాలపై మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు, నర్సరీ నిర్వహణ, డంపింగ్ యార్డు,స్మశాన వాటిక,పలు అంశాలపై గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు ని వివరాలు అడిగి తెలుసుకున్నారు, పల్లె ప్రకృతివనాలు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ,మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, తహశీల్దార్ కదార్ల రవికాంత్, ఎంపిఓ జక్కుల శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ ఎద్ద అనిల్, రెవెన్యూ పరిశీలకులు అన్వేష్, మండల వ్యవసాయధికారి మహేష్ ,పలువురు అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు,ఉపాధి హామీ సహాయకులు పొన్నం రాజయ్య,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



## బృహత్ పల్లె ప్రకృతి వనంలను పరిశీలించిన కలెక్టర్

వెల్గటూర్, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా వెల్గటూర్, చేగ్యాం గ్రామాలలో ఏర్పాటు చేసిన బృహత్ పల్లె ప్రకృతి వనములను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బృహత్ పల్లె ప్రకృతి వనం లో ఉన్న లోపాలను గమనించిన కలెక్టర్ పల్లె ప్రకృతి వనం నిర్వహిస్తున్న అధికారులను సరిహసు కోవాలి సూచించారు. బృహత్ పల్లె ప్రకృతి నిర్వహిస్తున్న అధికారులు సుమారు గా 24 వేల మొక్కలను పెంచు తున్నామని అందులో 2 వేల మొక్కలు కన్వర్షన్ చేస్తున్నామని, 5 వేల మొక్కలను మెయింటెన్స్ లో వాడుతున్నామని 14 వేల మొక్కలను కొత్త బ్యాగ్ లలో నింపు తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మదసూధన్, డిపిఒ, తహసీల్దార్ ఆర్ శేఖర్, ఎంపిడిఒ రవీందర్, ఎంపిఒ శ్రీనివాస్, ఆర్ ఐ లు రాజేశ్వరి, రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏఈఓ లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన ఎమ్మెల్యే విజ్జన్న

సుల్తానాబాద్ ప్రభాతవార్త :



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దావోస్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చి హైదరాబాద్ కు చేరుకున్న సందర్భంగా ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబును రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, తదితర నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మణుపాల ప్రకాష్ రావు, సీనియర్ టాక్స్ కన్సల్టెంట్ వెంగళదాస్ శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## మానకొండూర్‌కు అదనపు ఇండ్లు మంజూరు చేయండి

**- రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటిని కోరిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మానకొండూర్ నియోజకవర్గానికి ఎక్కువ ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా మంగళవారం మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మానకొండూర్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఉందని, సొంత ఇల్లు లేని వారు కూడా అధికంగా ఉన్నారని, ఈ దృష్ట్యా నియోజకవర్గానికి నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు. అలాగే నియోజకవర్గంలోని ఇతర సమస్యలపై కూడా మంత్రి పొంగులేటితో ఆయన చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా మానకొండూర్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కృషి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే కవ్వంపల్లి మంత్రికి తెలిపారు.